

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 21 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 20




లక్ష్మీనరసింహుని ప్రతిష్ఠాపన

క్షేమసంపదల ప్రసాదకుడు శ్రీ లక్ష్మీనరసింహుడు

పుణ్యక్షేత్రంలో ప్రతిష్ఠాపన మహోత్సవం నేడే

లక్ష్మీనరసింహుని కటాక్షంతో

శాంతి సమృద్ధి సౌభాగ్యం

ఆలయ పునరుద్ధరణకు రూ. 82.25 కోట్ల

నిధుల కేటాయింపు

కృష్ణశిల రాయితో ఆలయ పునర్నిర్మాణం

చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా నేడు

ప్రతిష్టాపన మహోత్సవం

# దివ్య మంగళ వేడుక



**భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** దివ్య మంగళ వేడుక లక్ష్మీనరసింహుని ప్రతిష్ఠాపన. నేడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ప్రతిష్టాపన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.ఆధ్యాత్మికతకు నెలవైన కోటంచ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం కొత్త రూపాన్ని సంతరించుకుంది. కృష్ణశిల రాయితో రూపుదిద్దుకున్న ఆలయం సహజత్వపు అందాలతో మెరిసిపోతుంది రమణీయమైన శిల్పాలు మిగతా 2లో..

హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు



## ఈ నెల 22న రెడ్యాలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

2 లో

## పేలిన ఐఈడీ బాంబు జవాన్‌కు తీవ్రగాయలు

3లో..

## వెన్నం సోదరులకు మంత్రి ,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శ

రెడ్యాలలో రాఘు వేందర్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు



2 లో

## జయశంకర్ జిల్లాలో ఏసీబి దాడులు

లంచం తీసుకుంటూ పట్టుబడిన కోర్టు సిబ్బంది









## వెన్నం సోదరులకు మంత్రి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శ

### రెడ్యాలలో రాఘు వేందర్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 20మేజర్ న్యూస్):బిగ్ టివి గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర మాజీ కార్య దర్శి ,రాష్ట్ర సవిందాన్ కమిటీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డిల తండ్రి వెన్నం రాఘవెందర్ రెడ్డి ఈ నెల 11 న మృతి చెందగా శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించారు.స్వర్గీయ వెన్నం రాఘు వెందర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వెన్నం కుటుంబ సభ్యులను సాను భూతి వ్యక్తం చేశారు.కీర్తిశేషులు రాఘు వేందర్రెడ్డి మృతి తీరని లోటు అన్నారు. వ్యవసాయం పట్ల మక్కువతో సొంత గ్రామాల్లో ఉండి , వ్యవసాయం చేస్తూ చివరి వరకు గ్రామంలోనే ఉన్నారని కీర్తిశేషులు వెన్నం రాఘు వెందర్ రెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి డిసిసి అధ్యక్షురాలు భూక్యా ఉమ మురళి నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జిల్లాలో ఏసీబి దాడులు

### లంచం తీసుకుంటూ పట్టుబడిన కోర్టు సిబ్బంది

భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 20, మేజర్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో శుక్రవారం ఏసీబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో రూ.5 వేలు లంచం తీసుకుంటూ కోర్టు సిబ్బంది స్టేనోగ్రాఫర్ పాలకుర్తి సాయి చరణ్, అటెండర్ లు పున్నం రజిత, కొమ్ము సునీత లు పట్టుబడ్డారు. బాధితుని వివరాల ప్రకారం సర్టిఫైడ్ కాపీ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయగా ఏసీబి అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబి అధికారులు కోర్టు సిబ్బంది లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవని, ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే బాధితులు నిర్భయంగా ఏసీబీని సంప్రదించాలని ఈ సందర్భంగా ఏసీబి అధికారులు సూచించారు.

## ఈ నెల 22న రెడ్యాలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

మహబూబాబాద్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి ఈ నెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. ఇటీవల మరణించిన కీ.శే. వెన్నం రాఘువేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆయన ఈ పర్యటన చేపడుతున్నారు. ఆయన కుమారులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, వెన్నం విజయ్లను కలిసి సానుభూతి తెలియజేయనున్నారు.ఈ పర్యటన నేపథ్యంలో డీఎస్పీ తిరుపతి రావు, సీఐ సర్వయ్య, ఎస్ఐ దీపికా, ముక్కా లక్షణ రావు ఏర్పాట్లను పరిశీలించారు.

## జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారి

### ప్రత్యేక కమీషనర్ సి.హెచ్ ప్రియాంక



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 20మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 252 ప్రకారం రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు, మీడియా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్ ప్రియాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 9వ తేదీ నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీలాన్స్ మరియు అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ప్రత్యేక పోర్టల్ జీఇట్ట్బుజ్ఞ్బుఙ్బ్బు.జౌఠి.జీ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ రోలింగ్ ప్రాతిపదికన కొనసాగుతుందని పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే,దరఖాస్తు దారులు కార్యాలయం వేళల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు 9154170881 నెంబర్ లో మీడియా రిలేషన్స్ వింగ్ను సంప్రదించవచ్చునని తెలిపారు.

# దివ్య మంగళ వేడుక

మొదటి పేజీ తరువాయి..

స్తంభం నుంచి ఉగ్ర నరసింహుడిగా భక్తులకు దర్శనమిచ్చిన దానికి సంకేతంగా మండపంలో నలు దిక్కుల తాటి స్తంభాల ఏర్పాటుతో ఆలయం ప్రత్యేకతను సంతరించుకుంది. టీపీసీసీ ప్రెసిడెంట్ హోదాలో రేవంత్ రెడ్డి 2023 ఫిబ్రవరిలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోడవటంచ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో పూజలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సీఎం అయిన తర్వాత రూ. 82.25 కోట్లతో ఆలయ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. పనులు ప్రారంభించిన 10 నెలల కాలంలోనే శరవేగంగా పూర్తి చేశారు.

### రూ. 82.25 కోట్లతో ఆలయ పనులకు పునరుద్ధరణ.

కొటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులు శరవేగంగా పూర్తి చేశారు. టి పి సి సి ప్రెసిడెంట్ హోదాలో 2023 ఫిబ్రవరి 6న ములుగు జిల్లా మేడారం నుంచి రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం మీదుగా రేగొండ మండలం కోటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించారు. అధికారంలోకి రాగానే ఆలయ పునరుద్ధరణ చేపట్టి పర్యాటకంగా తీర్చిదిద్దామని ప్రకటించారు. నేపథ్యంలోనే సీఎం అయ్యాక ఆలయ పునరుద్ధరణకు ఎస్డిఎఫ్ ద్వారా రూ. 12.15 కోట్లు టూరిజం ద్వారా రూ.5 కోట్లు సి ఆర్ ఆర్ ద్వారా రూ.2 50 కోట్లు ఆర్ డబ్ల్యూ ఎస్ ద్వారా 59 లక్షలు ఎన్డిఎఫ్ ద్వారా 62 కోట్లు కేటాయించారు కాకతీయుల కాలం నాటి ఆలయ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. పనులు ప్రారంభించిన పది నెలల కాలంలోనే ఆలయానికి కొత్త రూపాన్ని తెచ్చారు.కొత్త రూపం ఆలయం పూర్తిగా కృష్ణశిలరాయితో నిర్మాణం చేపట్టారు. మూలవిరాట్ అయిన లక్ష్మి నరసింహ స్వామిని గరుడ వాహన పీఠంపై ప్రతిష్టాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. గతంలో లక్ష్మీదేవి గోదాదేవి సమేతంగా దర్శనమిచ్చిన కోటంచ క్షేత్రంలో అమ్మవార్ల



ప్రతిష్టాపనకు లక్ష్మీ నరసింహ స్వామికి ఇరువైపులా ఉప గర్భాలయాలు నిర్మించారు. ఉగ్రత్వానికి ప్రతి రూపమైన లక్ష్మీనరసింహస్వామి స్తంభం నుంచి ఆవిర్భవించిన దానికి సంకేతంగా ధర్మాలయ మండపం నలదిక్కుల రాయి శిలలతో స్తంభాలు చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుబ్రహ్మణ్య ఆలయం కళ్యాణ మండపం యాగశాల నిర్మాణం ప్రాకార మండపం దేవతామూర్తుల విగ్రహాలు ఏర్పాటు చేశారు ఆలయ పరిసరాలు వెడల్పు చేయడంతో పాటు సీసీ నిర్మించారు ఆలయానికి ఇరువైపులా షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణంతోపాటు రహదారుల విస్తరణ చేపట్టారు కార్పొరేట్ హైట్ తో వీఐపీ అతిథి గృహాలు నిర్మాణం పూర్తయింది.





### త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రతిష్టాపన పూజలు

ఆలయపును ప్రతిష్టాపన పనులు త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో నేడు ప్రారంభం కానున్నాయి ఈనెల 18 నుంచి 21 వరకు 50 మంది అర్చకులతో లక్ష్మీదేవి గోదాదేవి సమేతుడైన లక్ష్మీనరసింహస్వామి దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టాపన చేయనున్నారు జలాధివాసం పుణ్యాధివాసం దాన్యాధివాసం యంత్ర మంత్ర బలంతో ప్రతిష్టాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ మార్పు క్రమంలో విజయ విగ్రహ రూపాలైన గరుడాలు వారు సుదర్శనం జయుడు విజయుడు చంద్రుడు ప్రచండడు ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు పున ప్రతిష్టాపన అనంతరం ఆలయ శిఖరంపై ఏర్పాటు చేసే సుదర్శన చక్రంపై మహా కుంభాభిషేకం చేపట్టనున్నారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి స్పీకర్, గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు నేడు కోడవటంచ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరగనున్న ప్రతిష్టాపన మహోత్సవానికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క లతో పాటు, నలుగురు ఎంపీలు 12 మంది ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.





# పదిపరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి వి రాజేశ్వర్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 20మేజర్ న్యూస్):మార్చి 14నుండి ఏప్రిల్ 16వరకు జరిగే పదోవ తరగతి పరిక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వి రాజేశ్వర్ అన్నారు.శుక్రవారం స్థానిక ఐడిఓసిలోని మార్చిలో జరగబోయే ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సిఎస్,డిఓ లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో 45 పరీక్షా కేంద్రాలకు గాను 45 చీఫ్ సూపరింటెడ్లు, 45 డిపార్ట్మెంట్ ఆఫీసర్ లకు ఒక రోజు ఓరియెంటేషన్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పది పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా ,పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.45 పరీక్ష కేంద్రాల్లో 8154 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని,సెంటర్లలో శుభ్రత, తాగునీటి సదుపాయం, సిసిటివి, ట్యూబ్ లైట్ , టాయిలెట్,డ్యూయల్ బెంచీలు, వాటర్ తదితర





మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అంతేకాకుండా ప్రశ్నాపత్రాల రవాణా, సీలింగ్,తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సెంటర్ల సమీప ప్రాంతాల్లో 144 సెక్షన్ విదించబడుతుందని, జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని, సెంటర్ లోకి ఎట్టి పరిస్థితులలో సిఎస్ గాని, డివో గాని, ఇన్విజిలేటర్ గాని విద్యార్థులు,విధులలో పాల్గొనే ఎవరైనా సెల్ ఫోన్ గాని, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ సెంటర్లోకి తీసుకుపోరాదని సూచించారు.సిఎస్ డి ఓ లు ఇన్విజిలేటర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇవ్వాలని,ఈ సంవత్సరము మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్ష నిర్వహించబడతాయని పరీక్షల మధ్యలో విరామం ఉన్నందున టైం టేబుల్ పై విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులు పరీక్షలకు గైహాజరు కాకుండా చూడాలని కోరారు.ఈ సమావేశంలో ఏసీజీ ఈ మందుల శ్రీరాములు,డిఎస్ఓ అప్పారావు,డిసిఇబి సెక్రటరీ బాలాజీ,అన్ని మండల విద్యాశాఖ అధికారులు,సిఎస్,డిఓ లు, కార్యాలయ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్లు ఎస్బి శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమత డిగ్రీ కళాశాల లో నేడే జాబ్ మేళా

తొర్రూరు,ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పట్టణ కేంద్రంలో సమత డిగ్రీ కళాశాలలో నేడు జరిగే జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రముఖ ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో తొర్రూరు లోని సమత డిగ్రీ కళాశాల లో 10వ తరగతి ,ఇంటర్ ఐ.టి.ఐ , డిగ్రీ చదువుకున్న పాస్ లేద ఫెయిల్ ఐనటువంటి యువతీ యువకుల కోసం నేడు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, జాబ్ మేళా నిర్వహించ బడునని, అసక్తి గల అభ్యర్థులు పూర్తి బయోడేటా ఫారం, ఐ.డి.ప్రూఫ్ తీసుకొని విద్యార్థులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. యువతకు తామే శిక్షణ ఇచ్చి జాబు లోకి చేర్చుకోవడం జరుగుతుందని. కావున విద్యార్థులు అందరూ వినియోగించుకోవాల్సిందిగా సంస్థ జిల్లా



కో-ఆర్డినేటర్ స్రవంతి తెలిపారు.అసక్తి గల యువత ఈ నెంబర్ ను 9063484855 సంప్రదించాలని కోరారు.

# కోటగుళ్లను సందర్శించిన స్టేట్ చైల్ రైట్స్ కమిషన్ సభ్యులు

## స్వామివారికి ప్రత్యేక పూజలు

గణపురం రూరల్ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను శుక్రవారం స్టేట్ చైల్ రైట్స్ కమిషన్ సభ్యులు బుర్ర వచన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను ఆయన అడిగి తెలుసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట జిల్లా సంక్షేమాధికారి జి మల్లీశ్వరి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ఏ అనిల్ చందర్



రావు, డీపీఎహెచ్ఓ ఏ, కుమారస్వామి గణపురం రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య తదితరులున్నారు.





## వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

### ఇంటింటికీ వెళ్లి కృతజ్ఞతలు తెలిపిన నూతన కౌన్సిలర్ తిరువాయిపాడి అండాలు



జనగామ జిల్లా సూర్య ప్రతినిది ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు కౌన్సిలర్గా 186 మెజారిటీతో విజయం సాధించిన తిరువాయిపాడి అండాలు, ఈరోజు వార్డులో విస్తతంగా పర్యటించారు. గెలిచిన అనంతరం ప్రతి ఇంటికీ వెళ్తూ, ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ వినమ్రంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తిరువాయిపాడి అండాలు మాట్లాడుతూ.. 'నన్ను నమ్మి ఓటు వేసి, వార్డు బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ విజయం నాది కాదు, వార్డు ప్రజలందరిది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు వార్డులోని మౌలిక సదుపాయాల కల్పనే నా ప్రథమ ప్రాధాన్యత' అని పేర్కొన్నారు .వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, తాగునీరు మరియు వీధి దీపాల సమస్యలపై తక్షణమే స్పందిస్తానని హామీ ఇచ్చారు.రాబోయే ఐదేళ్ల కాలంలో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ పర్యటనలో కౌన్సిలర్తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పేలిన ఐఈడీ బాంబు జవాన్‌కు తీవ్రగాయలు

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో కర్రెగుటలలోకూంబింగ్ వెళ్లిన జవాన్కి ఐఈడీ బాంబు పేలి తీవ్రగాయాలు అయిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పామునూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ కి వెళ్లిన 39 బెటాలియంకు చెందిన నవజిత్ పాఠాక్ కుంబింగ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా ఐఈడీ బాంబ్ మీద కాలు మోపడంతో తీవ్రంగా గాయాలు అయ్యాయి. అతడిని హెలికాప్టర్ లో వెంకటాపురం తరలించి గాఅక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం 108అంబులెన్స్ లో వరంగల్ తరలించారు.

## రెవెన్యూ ఉద్యోగుల సమస్యలకు అండగా టిఆర్ఎస్ఏ

### జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు యు.సునీల్ రెడ్డి

### రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 20మేజర్ న్యూస్):రెవెన్యూ అన్ని విభాగాల ఉద్యోగుల న్యాయమైన, వృత్తిపరమైన సమస్యలకు తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు యు.సునీల్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులుగా యు.సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎంఏ.ఫిరోజ్, ఇటీవల ఎన్నుకోబడినందున కలెక్టరేట్లోనీ డిపిఆర్ఓ కార్యాల యంలో వారికి శాలువాలతో సత్కరించారు.ఈ సన్మాన కార్యక్రమంలో డిపిఆర్ఓ పి రాజేంద్ర ప్రసాద్, కలెక్టరేట్ ఏవో పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాజేష్,దామోదర్, సిబ్బంది రవీందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో నిధి అగర్వాల్ సిబీఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

### సందడి చేసిన సినీనటి నిధి అగర్వాల్

### కాంచీపురం సిబీఆర్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ ): జనగామ పట్టణంలో కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కాంచీపురం సిబీఆర్' (సిబీఆర్) షాపింగ్ మాల్ను ప్రముఖ సినీనటి నిధి అగర్వాల్ శుక్రవారం



ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రిబ్బన్ కట్ చేసి మాల్లోకి ప్రవేశించగా, అభిమానులు మరియు స్థానిక వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జనగామ వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణంలో అన్ని రకాల ఆధునిక వసతులు, వైవిధ్యమైన వస్త్ర శ్రేణితో ఈ మాల్ అందుబా



టులోకి రావడం అభినందనీయమని కొనియాడారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని కోరుతూ మాల్ నిర్వాహకులకు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



# జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ, టీజీ ఎమ్ ఐ డి సి అధికారులు, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులతో కలిసి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కొనసాగుతున్న వైద్య సేవలు, సిటీ స్కాన్, ఎమ్మారై, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులు, ఎమ్మారై, సిటీ స్కాన్, డయాలసిస్ సెంటర్ ఏర్పాటుపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీలింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఏసీ ఫిట్టింగ్, తలుపులు, కిటికీలు తదితర సివిల్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన సీలింగ్, ఏసీ ఫిట్టింగ్, విద్యుత్ సరఫరా, కంప్యూటర్ మార్పులు తదితర పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. సిటీ స్కాన్ యంత్రం సిద్ధంగా





ఉన్నప్పటికీ టెక్నీషియన్ కొరత కారణంగా సేవలు ప్రారంభం కాలేదని, వాకింగ్ ఇంటర్వ్యూల ద్వారా టెక్నీషియన్ నియామకం చేపట్టి త్వరితగతిన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఆసుపత్రి ఆవరణలో ఖాళీగా ఉన్న డైస్ భవనంలో ఆఫ్తాల్మాలజీ, సైకియాట్రీ, ఫిజియోథెరపీ, డెంటల్ ఓపీలు ప్రారంభించి రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి మంజూరైన 5 పడకల డయాలసిస్ సెంటర్ కోసం గదులను గుర్తించి, నీటి, విద్యుత్, ఏసీ తదితర సౌకర్యాలతో త్వరలోనే ప్రారంభించాలని తెలిపారు.ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాలుగు దిక్కుల చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి చెత్తను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి మూడు వైపులా ఉన్న గేట్ల వద్ద క్యాటిల్ ట్రాప్ల ఏర్పాటు చేసి పందులు, కుక్కలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.రోగులకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటరత్నం, టీజీ ఎమ్ ఐ డి సి ఇంజినీర్ రవి కిరణ్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నల్లబెల్లి(దుగ్గొండి), ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: పీఎం శ్రీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్య వాతావరణం కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారంవరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దుగ్గొండి లోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలను సందర్శించి, పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధుల వినియోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా వాతావరణాన్ని సమగ్రంగా పరిశీలించారు. తరగతి గదులు, నూతన వంటశాల, భోజనశాల, సైన్స్ ల్యాబ్, ఏటీఎల్ ల్యాబ్, గ్రంథాలయం, బాలుర, బాలికల మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు మరియు పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనాన్ని స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పీఎంశ్రీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశా లలో విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించాలన్నారు. నూత నంగా నిర్మించిన వంటశాలను పూర్తిగా శుభ్రపరిచి తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, ప్రస్తుత వంటశాల ప్రదేశాన్ని ఖాళీ చేసి శుభ్రపరచి అంగన్వాడీ కేంద్రానికి అప్పగించాలని ఆదేశించారు. వంటశాల సమీపం లో ని డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. నూతన భోజనశాలను పరిశుభ్రంగా నిర్వహిస్తూ విద్యార్థుల భోజనానికి సద్వినియోగం చేయాలని తెలిపారు. బాలికల మరుగుదొడ్లకు సౌకర్యవంతమైన మార్గం నిర్మించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత మరియు తాగునీటి సదుపాయాల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సైన్స్ ల్యాబ్కు ర్యాంప్ నిర్మించి దివ్యాంగ విద్యార్థులకు సౌలభ్యం కల్పించాలని, అన్ని కిటికీలకు మెష్ అమర్చాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలను క్రమబద్ధంగా అమర్చి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలన్నారు. సైన్స్ ల్యాబ్ మరియు ఏటీఎల్ ల్యాబ్ను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.క్రీడా సామగ్రిని సక్రమంగా ప్రదర్శించి విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని, పాఠశాల ప్రాంగణంలోని చెట్లకు పేర్లు పెట్టి క్యూ ఆర్ కోడ్లతో లేబుల్ చేయాలని, ఒక విద్యార్థి - ఒక మొక్క కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సందర్శనలో గుర్తించిన లోపాలను ఒక వారం లోపు సరిచేసి, ఫోటోలతో కూడిన అనుసరణ నివేదికను సమర్పించాలని ప్రధానోపాధ్యాయునికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత మరియు నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం ద్వారా పీఎంశ్రీ పథకం లక్ష్యాలను సాధించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్, ప్రధానోపాధ్యులు సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మారుతున్న పరిస్థితులతోపాటు వ్యవసాయ యంత్రీకరణ పద్ధతులు మారాలి



వ్యవసాయ యంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయి

ఏ పథకం వచ్చిన మొదట ప్రారంభించేది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే

వ్యవసాయాభివృద్ధికొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెడుతోంది

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయాభివృద్ధికొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోశుక్రవారం ఏర్పాటు చేసిన సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం జనగామ జిల్లా పరిధిలోని 5మండలాల నుండి 30మంది లబ్ధిదారులకు సబ్సిడీపై రోటవెటర్స్, బేయిలర్స్ వంటి వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అలాగే డిఆర్ డిఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు సబ్సిడీపై అందించిన చేపల విక్రయ మొబైల్ వ్యాన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రైతులపై ఆర్థిక భారం తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రైతుల పట్ల గతంలో ఎప్పుడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులు, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ, పంటల మద్దతు ధరలు, రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామాల నుంచి ఎంపికైన 30 మంది లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారులకు 15 రోజుల్లోనే పనిముట్లు అందజేయాలని అధికారులు సూచించారు. అలాగే సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, రైతు సంఘాల ద్వారా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఎంపీ పేర్కొన్నారు. రైతులు ఆధునిక పరికరాలను వినియోగించుకొని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు.

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి ....

ప్రస్తుతం వ్యవసాయం లాభసాటిగా ఉండడం లేదని, వ్యవసాయ పెట్టుబడి భారం అవుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అందుకే ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ పనులకు యంత్రికరణ చేసేందుకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. వ్యవసాయ యంత్రికరణకు 50శాతం సబ్సిడీతో పనిముట్లను ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ యంత్రికరణ పద్ధతులను రైతులు పాటించాలని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్ట మొదటిగా మన నియోజకవర్గంలోనే ఈ సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల పంపిణి చేసుకుంటున్నామని తెలిపారు. ఏ పథకం వచ్చిన మొదట ప్రారంభించుకునేది మన నియోజకవర్గంలోనే అని అన్నారు. వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పని చేస్తుందని అన్నారు. నిన్నటి నుండే సన్నాలకు బోనస్, రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలోజమ అవుతున్నాయని తెలిపారు. వీటితో పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు కోసం ఇంకా దరఖాస్తు చేసుకొని రైతులు రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

మొత్తం జిల్లాలో 3వేల 320 యూనిట్లు మంజూరు అయ్యాయని అందులో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే 1600యూనిట్లు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఈ రోజు 30యూనిట్లు పంపిణి చేసుకుంటున్నామని తెలిపారు. మార్చి లోపు సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డిడి కట్టిన 15రోజులలో పనిముట్లు అందుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకోవాలని తెలిపారు. పాస్ బుక్ ఉన్న ప్రతీ రైతు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ, సబ్సిడీ పథకాలు వర్తించవని సూచించారు. ఈ రోజు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందుకుంటున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్,ఆర్డీఓడిఎస్ వెంకన్న, మార్కెట్ ఛైర్పర్సన్ జూలుజుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని , డిఆర్డిఏ పీడీ వాసంతి,తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి స్టేషన్ ఘనపూర్ చంద్రన్ కుమార్,చిల్పూర్ నజీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్, వైస్ ఛైర్పర్సన్ నీల రాజమ్మ గట్టయ్య , వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో అత్యుత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి



విద్యార్థులకు న్యాణ్యమైన డైట్ మెనూ అందించాలి

విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై దృష్టి పెడతారు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 20మేజర్ న్యూస్):పదిలో అత్యుత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం కురవి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ (బాలికల) పాఠశాల, మహబూబాబాద్ పట్టణంలోని మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలురూ) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన స్టడీ అవర్ లో జరుగుతున్న కంప్యూటర్, తరగతులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ పెంచాలని అన్నారు.నాణ్యమైన డైట్ మెనూ అందించాలని,పిల్లలు ఆరోగ్యంగా ఉంటే స్టడీ లో దృష్టి పెడతారని అందుకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇప్పటికే ప్రత్యేక అధికారులు వారి మండలాలలో ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీ చేసి ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం వార్డెన్, ప్రిన్సిపల్ లకు తగిన సూచనలు జారీ చేయడం జరిగిందని అన్నారు.ప్రతి



ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, వంట గది,మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.అంతేకాకుండా పిల్లలకు నూతన డిజిటల్ తరగతులు అర్థమయ్యే విధంగా బోధించాలని తెలిపారు.తాజా స్వచ్ఛమైన ఆహార పదార్థాలను కూరగాయలను వంటలకు ఉపయోగించాలని, వంట సిద్ధం చేసిన తర్వాత కచ్చితంగా ఉపాధ్యాయులు రుచి చూసి పిల్లలకు అందించాలని ఆదేశించారు.పిల్లలకు అందించే భోజన విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆయన వెంట సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్ తదితరులు ఉన్నారు.

# పుష్కర ఘాటును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



వెంకటాపురం నాగూరు ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండల పరిధిలోని రామచంద్రాపురం పుష్కర ఘాటును ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా అభివృద్ధి అధికారి



పరిశీలించారు.స్థానిక సర్పంచ్, గ్రామ ప్రజలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పుష్కర ఘాట్ కి ఆర్ అండ్ బి దారి నుంచి ఘాట్ వరకు సిసి రోడ్ నిర్మాణం గురించి, విద్యుత్ సరఫరా గురించి చర్చించడం జరిగింది.అనంతరం స్థానిక సర్పంచ్ అడిషనల్ కలెక్టర్ కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు పుష్కర ఘాట్ వద్ద ఉన్న శివాలయం కి నిరంతరం విద్యుత్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరడం జరిగిందితదనంతరం పాత్రా పురం గ్రామ పంచాయతీ



రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు అడిషనల్ కలెక్టర్, జిల్లా అభివృద్ధి అధికారి మాట్లాడుతూనూతన సర్పంచ్ లకు



శనివారం నుంచి జరిగే శిక్షణ తరగతులకు సర్పంచ్ లు అందరూ హాజరు కావాలని ఆదేశించింది.పంచాయతీ అభివృద్ధి కి అందరూ సహకరించి అభివృద్ధి చేసుకోవాలని సూచించారునిధుల విషయంలో ఏమైనా తప్పిదాలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ఇది ఎండా కాలం కాబట్టి నీటి సదుపాయం ఇబ్బంది గా ఉంటుందని, ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు.పలు శాఖల అధికారులు నూతన సర్పంచ్ ఉపసర్పంచ్ లతో మాట్లాడి వారి చరవాని నెంబర్ లను ఇవ్వడం జరిగింది.పంచాయతీ లల్లో ఏ సమస్య ఉన్న వెంటనే ఆ శాఖ వారికి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జిమ్మిలాల్,తాసిల్దార్, వేణుగోపాల్ నూతన సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, పలు శాఖల అధికారులు,ఏఇ,డిఇ లు,ఏఇవో లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొనడం జరిగింది .

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

## అడిషనల్ కలెక్టర్ - సంధ్యారాణి

గీసుగొండ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామాలను అభివృద్ధి పరుచుకోవటంలో పాలనా పరమైన అంశాల పైన సర్పంచులు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. గంగదేవిపల్లి గ్రామములో సర్పంచులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమములో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2018 పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచులు పాలన పరమైన అంశాల లో నిర్ణయాలు తీసుకోవాలన్నారు.గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమము లోజిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి, డిపిఓ కటకం కల్పన,డియల్పివో రాజీవ్ కుమార్,ఎంపీడీఓ లెక్కల అరుంధతి,ఎంపీఓ లు పాక శ్రీనివాస్, సునీల్ కుమార్ రాజు, కుచన ప్రకాష్,జిల్లా శిక్షణ మేనేజర్ కూసా రాజమౌళి, స్వచ్ భారత్ కన్సల్ టెంట్ శ్రీనివాస రావు,ఖానాపూర్,దుగ్గొండి, నర్సంపేట,రాయపర్తి మండలాల సర్పంచులు పాల్గొన్నారు.జాతీయ స్థాయి ఉత్తమ గ్రామ ఎంపికలో భాగంగా రాష్ట్ర స్థాయిలో చైల్ ఫ్రెండ్లీ పంచాయితీగా మండలములోని ఆరెపల్లి గ్రామాన్ని ఎంపిక చేయగా గ్రామాన్ని సీఈవో రాంరెడ్డి,డీపీఓ కటకం కల్పన గ్రామాన్ని సందర్శించారు.వారం రోజుల్లో సెంట్రల్ బృందం గ్రామానికి రానున్నట్లు వారు తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు నరేష్, స్వప్న ఉన్నారు.



# ట్రాన్స్ జెండర్స్ కి ఉపాది పునరావాస పథకంకు దరఖాస్తుల ఆహ్వానం

## ట్రాన్స్ జెండర్స్ కి ఉపాది పునరావాస పథకంకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 20మేజర్ న్యూస్): ట్రాన్స్ జెండర్స్ కి ఉపాధి, పునరావాస పథకంకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మహిళా,శిశు,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారి ఎం సబితా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ కి ఆర్థిక పునరావాస పథకం కింద రూ,75వేల చొప్పున మొత్తం 3 యూనిట్ లకు 2,25,000 రూపాయలు వందశాతం సబ్సిడీ మీద జిల్లా కి కేటాయించడం జరిగిందని, జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్స్ నుండి దరఖాస్తులు ఆహ్వానించబడనైనది. దరఖాస్తు పత్రాన్ని www.wdsc .telangana.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చునని,అర్హులు కింద తెలిపిన ధ్రువపత్రాలతో తేదీ: 25-02-2026 లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం,మహిళలు,పిల్లలు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ శాఖ, కలెక్టరేట్ కాంప్లెక్స్ - మహబూబాబాద్ రూమ్ నెంబర్ 2 నందు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ పథకం కింద అర్హులు సదరు ట్రాన్స్ జెండర్ వ్యక్తికి సంబంధిత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన గుర్తింపు పత్రం మరియు గుర్తింపు కార్డు ఉండాలని,వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని,వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50 లక్షలు మరియు పట్టణ ప్రాంతాలలో రూ.2లక్షలకు మించకూడదన్నారు.అభ్యర్థులు గత 5 సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ నుండి గానీ, మరే ఇతర శాఖ నుండి గానీ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి గానీ సబ్సిడీని పొంది ఉండకూడదని,ఒక కుటుంబానికి 5 సంవత్సరాలలో కేవలం ఒక స్వయం ఉపాధి పథకానికి మాత్రమే పరిమితం చేయబడుతుందన్నారు.అంతేకాకుండా ఈ పథకాన్ని పొందిన లబ్దిదారులు తదుపరి 5సంవత్సరాల వరకు అటువంటి పథకం కింద ఏ ప్రయోజనానికి అర్హులు కారని,సాంకేతిక అర్హతలు ఉన్న మరియు/లేదా సంబంధిత కార్యకలాపంలో గణనీయమైన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని,ఏదైనా యూనిట్ కోసం శిక్షణ పొందిన అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.విద్యార్హత పత్రములు ఏవైనా,2పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాలని అన్నారు.




# టిజీబి ఖాతాదారులకు అందని ధాన్యం బోనస్

## సమస్య ఎక్కడో తెలువక రైతుల సతమతం



మల్హర్, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ రైతులకు అందించే సన్నాలకు క్వింటల్ కు రూ 500 బోనస్ డబ్బులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతా దారులకు పడక పోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. ఐకెపి, సహకార సంఘాల ద్వారా విక్రయించిన రైతులకు ప్రభుత్వం ఎస్బీఐ ఖాతాదారులకు అందుతుందన్నట్లు పలువురు రైతులు పేర్కొనగ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు ధాన్యం బోనస్ డబ్బులు ఎందుకు పడడం లేదోనని గందరగోళానికి గురవుతున్నారు. ఈ విషయం పై మండల వ్యవసాయ అధికారిని ని వివరణ కోరగా సన్నాలకు రూ 500 బోనస్ అనేది సొసైటీ పరిధిలోని అంశమని తెలిపారు. రైతులు తమ ఖాతాలో బోనస్ డబ్బులు జమ కాకపోవడంతో తాడిచెర్ల గ్రామానికి చెందిన రైతు కల్వల బాలరాజు ఈ విషయం పై సొసైటీ కార్యాలయంలో సంప్రదించగా ఐఎఫ్ఎస్సీ కోడ్ మారిందని అందుకే ఆలస్యం అవుతుందని తెలిపినట్లు వాపోయారు. కాగ ధాన్యం విక్రయించిన డబ్బులు మాత్రం తమ టిజీబి ఖాతాలోనే జమ చేసి ఇప్పుడు బోనస్ డబ్బులకు మాత్రం ఐఎఫ్ఎస్సీ కోడ్ మారిందని తెలపడం ఏమిటో అర్థం కాక ఎవరిని సంప్రదించాలోనని అయోమయంలో పడుతున్నట్లు పేర్కొన్నాడు. ధాన్యం డబ్బులకు వర్తించని ఐఎఫ్ఎస్సీ కోడ్ బోనస్ డబ్బులకే ఐఎఫ్ఎస్సీ అంటు కొర్రీలు పెట్టడం వెనుక మతలబు ఏమైనా ఉందా అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పార్టీలకతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలి




**త్రాగు నీరు, పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యతనివ్వాలి**

**2050 సంవత్సరానికి ప్రజల అవసరాలకు డీటేయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయాలి**

**50కోట్లకు సంబందించిన అన్ని పనులకు మార్చి నాటికి టెండర్లు పూర్తి చేయాలి**

**సోమవారం వరకు పారిశుధ్య కార్మికులు 3నెలల జీతాలు విడుదల చేయిస్తాం**

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి20,మేజర్ న్యూస్ (సూర్య):రాబోయే 5ఏళ్లలో మనందరం కలిసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకుందామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొదటి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి , జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగు నీటి సరఫరా, పారిశుద్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగాఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. స్టేషన్ ఘనపూర్ను 'మోడల్ మున్సిపాలిటీ'గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను నోటి మాటగా కాకుండా డాక్యుమెంటేషన్తో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 18 ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు నిత్య విద్యార్థుల్లా పనిచేస్తూ అభివృద్ధి సాధించాలని హితవు పలికారు.మున్సిపాలిటీకి వచ్చిన రూ.50 కోట్ల నిధులను ప్రాధాన్యత క్రమంలో వినియోగించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పేదలు, మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా, జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, తాను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే మరిన్ని నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిస్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని మాడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వచ్చే 5ఏళ్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయయాలని అందుకు ప్రజలు, అధికారులు సహకరించాలని తెలిపారు. ముఖ్యంగా అత్యధిక ప్రాధాన్యతగా త్రాగు నీరు, పారిశుధ్య పనులపై ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. 2050 నాటికీ ప్రజల అవసరాలకు అనుగుణంగా త్రాగు నీటి సరఫరా పై డీటేయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించాలని అధికారులకు సూచించారు. అదేవిదంగా ప్రస్తుత అవసరాలకు అవసరమైన చర్యలు వేంటనే చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీకి మంజూరు అయిన 50కోట్ల పనులకు సంబందించి మార్చి మొదటి వారం నాటికి అన్ని అనుమతులు తీసుకొని టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. వార్డు కౌన్సిలర్లు తమ తమ వార్డులలో క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి 50లక్షల రూపాయల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అలాగే వార్డుకు 30ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి లిస్ట్ తయారు చేయాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. సోమవారం నాటికి పారిశుధ్య కార్మికులకు 3నెలల జీతం అందించనున్నట్లు తెలిపారు. వచ్చే 2,3 నెలల్లో పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలు అన్ని చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

మున్సిపాలిటీకి కేటాయించిన 50కోట్ల అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టడం తోపాటు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ అన్నారు. వార్డులలో అన్ని పనులు ఒకేసారి చేపట్టాలేమని అలా చేస్తే ఏ పనిని కూడా పూర్తి చేయలేమని అన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా చూసుకోవాలని, వార్డు కౌన్సిలర్లు, అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మన ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. త్రాగు నీరు, పారిశుధ్య పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలు పై కూడా దృష్టి సారించాలని తెలిపారు. అందరం కలిసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ , ఆర్డీఓడిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,వైస్ చైర్పర్సన్ నీలరాజమ్మ గట్టయ్య,వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్ పార్టీ

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు**

**జిల్లా కలెక్టర్ సత్యశారద**

నర్సంపేట ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్: బంజారా బిడ్డలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ ఆవరణలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ బంజారా బిడ్డలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపింది అని అన్నారు. నూతనంగా ఎన్నికైన గిరిజన సర్పంచులు, కౌన్సిలర్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలుతెలియచేసారు, సేవాలాల్ మహరాజ్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలను ఇప్పటికే ప్రవేశ పెట్టామని,3500 ఇందిరమ్మ



ఇండ్లు గాక నియోజకవర్గంలో ఎస్టీలకు ప్రత్యేకంగా మరో 250 ఇండ్లు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్,ఆర్డీఓ ఉమారాణి,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నారాయణ రెడ్డి,సేవాలాల్ ఉత్సవ సమితి చైర్మెన్ గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.







# మేడారం జాతరపై పుస్తక ప్రచురణ.. గాడేస్ ఆఫ్ ఫోక్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ములుగు, సూర్యా ప్రతినిధి ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్) : ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరపై ఛాయాచిత్రాలతో పుస్తకాన్ని రూపొందించారు. మేడారం జాతరపై పుస్తకం విడుదల కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ 'గాడెస్ ఆఫ్ ఫోక్' పేరుతో మేడారం జాతరపై ప్రచురించిన ప్రచురణను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క శుక్రవారం హైదరాబాదులోని ప్రజాభవన్ లో విడుదల చేశారు. అరుదైన ఛాయాచిత్రాలతో పుస్తకాన్ని సంకలనం చేసిన ప్రముఖ చిత్రనిర్మాత బి నర్సింగ్ రావు, ట్రస్ట్ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు బిపి ఆచార్య, బివి పాపారావు, రిటైర్డ్ ఎన్ఐటి ప్రొఫెసర్ పాండురంగారావు, కె శ్రీధర్, రిటైర్డ్ డిజిపి ఎం రతన్ జె పూలే ప్రజా భవన్లో జరిగిన కా ర్యక్రమానికి హాజరయ్యారు. ట్రస్ట్ చేసిన కృషిని మంత్రి ప్రశంసించారు మరి యు సమ్మక్క సారలమ్మ జాతరను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించడానికి అవసరమైన ప్రతిపాదనను సిద్ధం చేయాలని కోరారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హంటర్ రోడ్డు న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్లాక్ లుగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కలెక్టర్ పరిశీలించి తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, నీటి సంపులు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి వాటర్ సప్లై, ట్యాంకులు ఉన్నాయా అని, ట్రయల్ రన్ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ అంబేద్కర్ నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ పై ఉన్న వాటర్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించి నీటి సమస్య పై వారిని అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంకు సంబంధించిన పైప్ లైన్ కు ఆన్ ఆఫ్ పెట్టించాలని ఇండ్లవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులను సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి ఇండ్ల నివాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇళ్ళ సముదాయంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిడబ్ల్యూఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





# గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ప్రాజెక్టు భూ సేకరణ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:జిల్లాలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ప్రాజెక్టు భూసేకరణపై రెవెన్యూ, నేషనల్ హైవే శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, భూ యజమానులకు చట్టబద్ధమైన పరిహారం సమయానికి అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ, నేషనల్ హైవే సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానులతో సమావేశాలు నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.ప్రాజెక్టు అమలులో ప్రజల సహకారం అత్యంత కీలకమని, అధికారులు ప్రజలతో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ప్రాజెక్టు పిఓ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

## అందరి సహకారంతో జాతరను విజయవంతం చేయాలి

## పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి

### పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

### ఈవో ప్రోటోకాల్ పాటించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ యమున ప్రవీణ్



గీసుగొండ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కొమ్మాల జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఈ నెల 23 నుండి జరిగే కొమ్మాల జాతరపై శుక్రవారం పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యుత్,నీటి సౌకర్యం,భక్తుల రాకపోకలకు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు.గుట్ట చుట్టు వాహనాలు తిరగడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.గతంలో టీడీపీ హయంలో 14 లక్షలతో జాతర అభివృద్ధికి కృషి చేశాన్నారు.జాతరలో ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. రోడ్డుకు ఇరువైపుల ప్రమాదకరంగా ఉన్న బావులకు సైడ్ వాల్ లు ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించారు.ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు.అయిదు గ్రామపంచాయతీల సిబ్బందితో పాటు ప్రవేటు వ్యక్తులను కూడా కూలీలుగా తీసుకొని ఆలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలన్నారు.జాతర సమయంలో చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ప్రభ బండ్లు,ప్రజలు తిరగడానికి శాశ్వతమైన మార్గాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు.30 ఫీట్లతో గుట్ట చుట్టు తిరగడానికి హద్దులు ఏర్పాటు చెయ్యాలని ఎమ్మార్వో ను ఆదేశించారు.2 కోట్ల సిఆర్ఆర్ నిధులతో గుట్ట చుట్టు రోడ్డు,ఒక కోటి తో నాచినపెల్లి నుండి జాతర వరకు రోడ్లు వెయ్యడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు.ఆలయం చుట్టూ భూములు ఉన్న రైతులు వచ్చే ఏడాది నుండి వానాకాలంలో పంటలు వేసుకోవాలని యాసింగు పంటలు వేయొద్దని ఎకరానికి రూ.10 వేలు దేవస్థానం ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈవో ప్రసాద్ ప్రోటోకాల్ పాటించడం లేదని స్థానిక సర్పంచ్ యమున ప్రవీణ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. వెంటనే ఈవో తో మాట్లాడి ఇకనుండి అలా జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో కొమురయ్య,ఎమ్మార్వో రియాజోద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి,సీఐ విశ్వేశ్వర్,పరకాల అధికార ప్రతినిధి కొమురారెడ్డి,ఈవో ప్రసాద్,దేవస్థాన వంశపర్య ఆచార్యులు శ్రీనివాసాచార్యులు,అర్చకులు కాండూరి రామాచార్యులు, పణి,పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.





# బాల్యవివాహాలు అరికట్టడానికి కృషి చేయాలి

**అంగన్వాడీలో పౌష్టికాహారం అందించాలి**

**విద్యార్థులు కష్టపడి చదువుకొని**

**తల్లిదండ్రులకు,పాఠశాలకు పేరు తేవాలి**

**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు - మర్రిపెల్లి చందన,గోగుల సరిత**

**గీసుగొండ,చెన్నారావుపేట, నర్సంపేట లో పలు పాఠశాలల తనిఖీ**



గీసుగొండ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) బాల్యవివాహాలు అరికట్టడానికి ఉపాధ్యాయులు బాధ్యతతో పని చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మర్రిపెల్లి చందన,గోగుల సరిత అన్నారు.శుక్రవారం వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలను వారు సందర్శించారు.సందర్శనలో భాగంగా గొర్రకుంట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను, పాఠశాల పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.అంగన్వాడి కేంద్రంలో సరైన పోషకాహారం పిల్లలకు అందుతుందా ?కిషోర బాలికలకు అవగాహన కల్పిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత పాఠశాలలోనీ గ్రౌండ్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కిచెన్ రూమ్ పక్కనే బాత్రూమ్స్ ఉండకుండా చూడాలని,మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా నడుస్తుందా లేదా అని పరిశీలించారు.అనంతరం పోతురాజుపల్లి లోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించగా విద్యార్థులు చాలా బాగుందని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న ఒక రూమును సాధ్యమైనంత త్వరలో తొలగించాలని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబుకు చెప్పారు.తదనంతరం ధర్మారం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లస్టర్ మీటింగ్ కు హాజరై ఉపాధ్యాయులతో మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనలో, ఉపాధ్యాయులే బాధ్యత తీసుకోవాలని, వృత్తి ధర్మమే కాకుండా వ్యక్తిగతంగా కూడా బాధ్యత తీసుకోవాలని,విద్యార్థి సంపూర్ణ మానసిక అభివృద్ధికి చిత్తశుద్ధితో



పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రవీందర్, ప్రధానోపాధ్యాయులు యాప సాంబయ్య,వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కేజీబీవీ పాఠశాల సందర్శన

చేన్నారావుపేట మండలంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి,స్టోర్ రూమ్ మరియు కిచెన్ లను పరిశుభ్రంగా ఉందా లేదా చూశారు.అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.కోతుల బెడద ఉందని, కోతులతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. మరియు డైనింగ్ హాల్ 120 మందికే సరిపోయే విధంగా ఉంది అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నాము మాకు ఇబ్బంది అవుతుంది అని చెప్పారు. దీనికి కమిషన్ సభ్యులు కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల విద్యాధికారి సారయ్య, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**నర్సంపేటలో...** నిరాశ్రయులు మరియు అనాధ బాలల కోసం నిర్వహిస్తున్న సంజీవని ఆశ్రమాన్ని ఈ బృందం సందర్శించింది. అక్కడ పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఏర్పాట్లు పరిశీలించి, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు వారు ఏ ఏ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు , సాయంత్రం వేళల్లో వారి దినచర్య ఏమిటి అని తెలుసుకొని ఆశ్రమ నిర్వాహకులైన డాక్టర్ మోహన్ రావు దంపతులను అభినందించారు.

**జిల్లా ఆసుపత్రిలో...** అనంతరం నర్సంపేటలోని జిల్లా ఆసుపత్రిని సందర్శించి, బాలింతల ఆరోగ్యము, వారికి అందుతున్న సేవల గురించి వాకాబు చేశారు. నవజాత శిశువులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. బాలల హక్కుల కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఏ ఒక్క శిశువు కూడా చనిపోకుండా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, మరియు హాస్పటల్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డా. నిర్మల మరియు డాక్టర్ వనిత లు పాల్గొన్నారు.ద్వారకపేట రోడ్డులోని మైనార్టీ స్కూలు ను సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు తప్పనిసరి అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీ పాల, డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ బి రమేష్, రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్ సతీష్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఈ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బృందంతో జిల్లా వైద్యశాఖ ఆరోగ్యాదికారి డాక్టర్ సాంబశివరావు,జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ కే. వసుధ, సభ్యులు సుజాత షాహిదా బేగం,మధు,సిడిపిఓలు విద్య,మధురిమ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కే. ఉమా, జిల్లా చైల్ లైన్ కోఆర్డినేటర్ బొజ్జ కల్పన, అవుట్ రీచ్ వర్కర్ రాజుల సుమన్ కమిషన్ సభ్యులతో పాటు ఉన్నారు.




## ఈ నెల 22న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్య రాక

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన కోండ్ర ఎల్లయ్య మాదిగ**

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 20మేజర్ న్యూస్):ఈ నెల 22న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్య మానుకోట రానున్నారని దళిత రత్నం, ఎంఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి, డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత కోండ్ర ఎల్లయ్య మాదిగ అన్నారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను దళితరత్న కోండ్ర ఎల్లయ్య మాదిగ మరియు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం 17వ వార్డు పరిధిలోని కేటిఆర్ కాలనీలో ఉన్న సమస్యల మీద గతంలో వారికి దరఖాస్తు చేయగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఈ నెల 22 కేటిఆర్ కాలనీని సదర్శించడానికి వస్తున్నానని హామీ ఇచ్చారని,కావున రాజకీయాలకు అతీతంగా అన్ని కుల, ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.వారు మానుకోటకు రాగానే ఇల్లందు రోడ్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కేటిఆర్ కాలనీని సందర్శిస్తారని తెలిపారు.చైర్మన్ ని కలిసిన



వారిలో భూంపల్లి స్థానిక నాయకులు రేఖా అంజిరెడ్డి, యశ్వంత్ కుమార్ రెడ్డి, మహజన మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి .సిహెచ్.రాధ,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షురాలు కుక్కల సుధారాణి, చాగంటి కన్ని తదితరులు పాల్గొన్నారు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు ని కలిసిన విఆర్ కె పురం సర్పంచ్ డి రమ్య**



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత మొదటిసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ని శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంతారావు మాట్లాడుతూ వచ్చే రెండున్నర సంవత్సరం తరువాత బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందమ్మా మీరు ఏమి అధైర్య పడవలసిన అవసరం లేదు అప్పుడైనా ఇప్పుడైనా మేము మీకు ఎప్పుడు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.

# రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### ఇతర మార్కెట్ ధరలు తెలిసే విధంగా డిస్ ప్లే బోర్ట్ ఏర్పాటు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఏనమాముల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్, రైతులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం అపరాల యార్డు నందు కమీషన్ వ్యాపారస్తుల కొరకు నిర్మించుచున్న షాపుల పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఏనుమాముల మార్కెట్ నందు చైల్





లేబర్ పాఠశాల ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద రైతులతో నేరుగా మాట్లాడుతూ 49 కిలోల కన్నా ఎక్కువ మించకుండా బస్తాలను తీసుక రావాలన్నారు. 49 కిలోల కంటె ఎక్కువ తీసుక వస్తే కాయలో నాణ్యత తగ్గుతుందని దాని వలన ధరల యందు వ్యత్యాసం ఏర్పడుతుందని తెలిపారు. మిర్చి రైతులు 49 కిలోల కంటే ఎక్కువ బస్తాలను మార్కెట్ కు తరలించకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కరపత్రాల ద్వారా లేదా ఇతర మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. రైతులకు ఇతర మార్కెట్ ధరలు తెలిసే విధంగా డిస్ ప్లే బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ముసలమ్మకుంట మామిడి మార్కెట్ ను సందర్శించి మార్కెట్ కు వెళ్ల రోడ్డు నిర్మాణం, రోడ్ లెవెలింగ్ పనులు, రైతుల కొరకు మౌళిక వసతుల ఏర్పాటు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి కె. సురేఖ, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ . మల్లేశం తదితరులు పాల్గొన్నారు.





# సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులు ముందంజ

జఫర్ ఘడ్, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య:పూర్వకాలం నుండే ఆర్యవైశ్యులు సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తున్నారని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులు పొట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్యవైశ్య అనుబంధ జఫర్ గడ్ మండల వాసవీ క్లబ్ ,వనితా క్లబ్ పీఎస్టీ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికీ ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుచూ ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవీ మాత పేరు మీద ఏర్పాటైన వాసవి క్లబ్ లు దేశ విదేశాల్లో పలు సేవా కార్యక్రమాలను చేపట్టుచున్నాయని వివరిస్తూ సేవా కార్యక్రమాలను చేపట్టడంలో ఆర్యవైశ్యులు ముందుంటారన్నారు.జనగాం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుచూ జిల్లాలోని ప్రతి మండలంలో వాసవీ,వనితా క్లబ్ లను





ఏర్పాటు చేసే లక్ష్యంతో తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. వాసవీ క్లబ్ మండల శాఖ అధ్యక్షులుగా రేవూరి శ్రీనివాస్ ,కార్యదర్శిగా బజ్జూరి సుధీర్ ,కోశాధికారిగా ఇమ్మడి అనీల్ ,మహిళా పీఎస్టీలుగా దొడ్డ ఉమ, దాంశెట్టీ శావ్య,అంచూరి కమల ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మంచాల విజయ్ కుమార్ ,గోపాలపు రామ ఉపేందర్ ,గుండా రవీందర్ ,కాకోటి రామారావు, శ్రీరాం నూతన్ కుమార్ ,శ్రీ రాం రవీందర్ , పడకంటి రవీందర్, మాధంశెట్టి వరూధుని,గంగిశెట్టి అనూజ, లావణ్య, స్నేహలత, అంచూరి యుగందర్ ,చిట్టిమళ్ళ కృష్ణమూర్తి దాంశెట్టి సోమన్న,ఇమ్మడి అశోక్ ,గందె సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్ , తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



### మున్సిపల్ వైస్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నేతలు

కాటారం, ఫిబ్రవరి 20, మేజర్ సూర్య న్యూస్: ఇటీవల జరిగిన భూపాల్ పల్లి మున్సిపల్ ఎన్నికలలో వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా కాటారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ , ఎస్సీ సెల్ నేతలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భూపాల్ పల్లి వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాసులు నియమించడం దీనికి నిదర్శనమని అన్నారు. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు దళితులకు కాంగ్రెస్ పార్టీ పదులిస్తున్నారని ఓర్వలేకనే అనేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలాల రాజు, మంచినీళ్ల ఎల్లారు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహానికి సహకరించిన వారందరూ నేరస్తులుగా పరిగణింపబడతారు



## ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి అపర్ణాదేవి

వరంగల్ లీగల్: ఫిబ్రవరి 20: మేజర్ న్యూస్ (సూర్య) బాల్య వివాహానికి సహకరించిన వారందరూ నేరస్తులుగా పరిగణించబడతారని హనుమకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి బి అపర్ణ దేవి అన్నారు. జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు జరుగకుండా తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు, పిల్లలకు అవగాహనా కల్పించి, బాల్య వివాహాలకు సంబందించిన సమాచారాన్ని వెంటనే చైల్ హెల్ప్లైన్ నెంబర్ 1098 కు లేదా 100 కు అందించాలన్నారు. చట్ట ప్రకారం వివాహానికి అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండి ఉండాలని, ఈ వయస్సు కంటే తక్కువ ఉన్న వారికి పెళ్లి చేయడం నేరమని,ఉల్లంఘించి బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులు, బంధువులతో పాటు దానికి సహకరించిన ప్రతి ఒక్కరినీ నేరస్తులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చిన్నారులకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన, సురక్షితమైన, భవిష్యత్తును అందించడం మనందరి బాధ్యతన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో షేర్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ప్రచార రథం పై ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో భాగంగా ప్రధాన న్యాయమూర్తి తన సంతకాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి జి. రామలింగం, షేర్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శిరీష, కమ్యూనిటీ మొబైలైజర్స్ జ్ఞానేశ్వరి, జమున చామంతి, జగన్, కల్పన, ప్రశాంతి, గాయత్రి, ప్రభాకర్, శివ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్సరే స్క్రీనింగ్ క్యాంపు

## జిల్లా అధికారి డాక్టర్ గోపాల్ రావు

## క్షయ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్ర కాంత్

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి ఏ 20 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం. మండలంలో ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర



వెంకటాపురం సెక్టార్ గ్రామం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వెంకటాపురంలో క్షయ నిర్ధారణ పరీక్షలు మొబైల్ ఎక్సరే తెమడ సేకరణ జిల్లా అధికారి డాక్టర్ గోపాల్ రావు క్షయ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్ర కాంత్ సూచనల ప్రకారం ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్సరే స్క్రీనింగ్ క్యాంపును హెక్టర్ లో నిర్వహించడం జరిగింది ఈ శిబిరం ఆధ్వర్యంలో సమయంతో జ్యోతి ఆధ్వర్యంలో 148, మందికి ఎక్స్ రే తీయడం జరిగిందిఅందులో ముందు రోజున సమాచారం ఇచ్చివారిని శిబిరం వద్ద తెమడ సేకరించడం జరిగింది ఈ సందర్భంగా శిబిరం వద్దకు వచ్చిన వారికి క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ క్యాంపులో డయాబెటిక్. ఐ పవర్ టెన్షన్. జ్వరం. దగ్గు ఇతర వ్యాధికలిగిన ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకోవాలని ఆధునిక ఆర్టిఫిషియన్ ఇంటిలిజెంట్ టెక్నాలజీ తో ఐదు నిమిషాలలో ఎక్స్రే పరీక్ష పూర్తవుతుందని



తెలిపారు ఈ కార్యక్రమంలో టీబీ అలెర్ట్ ఇండియా డిస్టిక్ కోఆర్డినేటర్ టి రాజు ఎక్స్రే టెక్నీషియన్ సంతోష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది టిబి సూపర్వైజర్ వెంకటేశ్వరరావు. పి హెచ్ ఎన్. యాకమ్మ. హెచ్ ఇ ఓ. కోటిరెడ్డి హెచ్ వి .రామలక్ష్మి ఏఎన్ఎం. హెల్త్ అసిస్టెంట్ ఆశా కార్యకర్తల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలో ఉన్న అనుమానితులను పరీక్ష చేయడం జరిగింది.





## వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పాలకుర్తి సారంగపాణి



వర్ధన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మునిసిపల్ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతవత్ శీభారాణిలు శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో వర్ధన్నపేట నాగరాజు సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాలకుర్తి సా రగపాణి మాట్లాడుతూ మునిసిపలిటి పరిధిలో ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటు ఎమ్మెల్యే నాగరాజు సహ 'కారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని, తనకు ఆవకాశం కల్పించిన ఎమ్మెల్యే రుణం తీర్చుకోలేనిది అన్నారు. నాపై కొందరు అసత్యా ప్రచారం చేసిన ప్రజలు నమ్మి నన్ను గెలిపించిన ప్రజలతో పాటు ఎన్నికల్లో తనకు అన్ని విధాల సహకారించిన నాయకులకు పేరుపేరున కృతజ్ఞతాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఫట్టన అధ్యక్షుడు మైస సురేష్, నాయకులు ఎండి అప్సర్, అనిమిరెడ్డి రాంచంద్రరెడ్డి. మా ల్లెపాక సమ్మయ్య, బక్కతట్ల రాజు, శ్రీనివాస్, రాఖీ, వెంకట్, కొండేటి మహేందర్, పుస్కురి దేవేందర్రావు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## లీకేజిలు మరమ్మతు చేసి శుద్ధమైన త్రాగునీరు అందించాలి

### ఎంపిడిఓ క్రాంతి కుమార్



మల్హార్, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : రానున్న వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా లికేజీలు మరమ్మతులు చేసి స్వచ్ఛమైన త్రాగు నీటి సరఫరా కోసం చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ క్రాంతి కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల, కిషన్రావుపల్లి గ్రామాల్లో మిషన్ భగీరథ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ పరిశీలించారు. భగీరథ పైపులైన్ లీకేజిలు మరమ్మతులు చేసి శుద్ధమైన త్రాగునీరు ను నీటి ఎద్దడి రాకుండా అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారి నర్సింగం, ఎంపీఓ విక్రమ్, మిషన్ భగీరథ ఏఈ అలేఖ్య, గ్రిడ్ ఏఈ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి పెంచాల సతీష్, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మునిసిపలిటి పరిధిలోని పట్టణ సమగ్ర అభివృద్ధికి మునిసిపలిటీ పాలక వర్గం పాటుపడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డిసిసి అధ్యక్షుడు అయూబ్ఖ్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మునిసిపలిటి కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవి బాధ్యతల స్వీకరణ కార్యాక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై పదవి స్వీకరం చేయించి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. తొలుత చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, పూజ కార్యాక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ మునిసిపలిటి పరిధిలోని సమస్యలు దృష్టికి రాగానే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పారదర్శకత ప్రజల భాగస్వామ్యంతో సమర్ధవంతమైన పాలనతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పని చేసి ఆదర్శ మ నిసిపలిటిగా తీర్చిదిద్దలని ప్రజ సమస్యలు పరిష్కరమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, నూన పత్ కమ్లీ, మాలోత్ దేవేందర్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, తిరుపల్లి వాణి, నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, సమ్మెట సుధీర్ మల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## కబడ్డీలో మెరిసిన దమ్మన్నపేట క్రీడాకారుడు



వర్ధన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కుక్కల నవీన్ సి ఎం కప్ 2025-26 లో భాగంగా మండల స్థాయిలో మెరిసి జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనపపరిచి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఈ నెల 20 నుండి 23 వరకు నారాయణపేట జిల్లా లో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటాడని యూత్ సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## స్థానిక ఎన్నికల్లో బిసిలకు అదిక స్థానాలు కేటాయించాలి

### బిసి సంక్షేమ సంఘం మండల ఇంచార్జ్ జక్కం రాజేందర్



మల్హర్, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో అధిక జనాభా కలిగిన బిసి వర్గాలకు అధిక స్థానాలను కేటాయించాలని మండల బిసి సంఘం ఇంచార్జి జక్కం రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తాడిచెర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఉన్న ఎంపీటీసీ స్థానాల్లో అధిక సంఖ్యలో బిసిలకు కేటాయించి జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను బిసిలకు రిజర్వేషన్ చేయాలని కోరారు. మేం ఎంతో మాకంతా అని స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన బిసిలకు సామాజిక న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొయ్యూరు లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### కొయ్యూరు ఉప సర్పంచ్ లకావత్ సవేందర్



మల్హర్, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : కొయ్యూరు ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు, మత పెద్దలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పండ్లు పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ రోజున తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎండి అయూబ్ ఖాన్, మోర్సబ్, హోలీ, జాకీర్, అతిక్, షారుక్ ఖాన్, ఫెరోజ్ ఖాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన నల్లెల్ల కుటుంబం

ములుగు క్రైమ్,ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్ సూర్య ): మర్యాదపూర్వకంగా మంత్రి సీతక్కను కలిసిన నల్లెల్ల కుటుంబం ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో డిసిసి అధ్యక్షుడు దివంగత నల్లెల కుమారస్వామి కోడలు ఇటీవల ములుగు మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి 8వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన నల్లెల స్వాతి- భరత్ కుమార్ లతో దివంగత నల్లెల్ల కుమారస్వామి కుటుంబం హైదరాబాదులోని ప్రజా భవన్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) నుమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు వహించాలి

## - చిటూర్ గ్రామ పంచాయతీ సమావేశంలో సర్పంచ్ బర్ల గణేష్ పిలుపు





లింగాలఘణపురం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామ పంచాయతీ కార్యాలయంలో గౌరవ సర్పంచ్ అధ్యక్షతన పాలక వర్గ సభ్యుల అత్యవసర సమావేశం.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో నీటి వనరుల నిర్వహణ మరియు రాబోయే దుర్గమ్మ పండుగ ఏర్పాట్లపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.వేసవిలో గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, అనవసరంగా వృధా చేయకూడదని సర్పంచ్ గారు కోరారు.ఎండల తీవ్రత దృష్ట్యా పశువులు, మేకలు, గొర్రెలకు తాగునీరు అందుబాటులో ఉండేలా కోడూరు బాట, కన్నయపల్లి రోడ్డు మరియు పాల సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన నీటి సోంపులను నిత్యం నీటితో నింపి ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు గ్రామంలో దుర్గమ్మ పండుగను ఘనంగా నిర్వహించే విషయంపై చర్చించారు. దీనిపై తుది నిర్ణయం తీసుకోవడానికి మరియు గ్రామస్తులందరి అభిప్రాయాలను సేకరించడానికి త్వరలోనే గ్రామ సభను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఎలాబోయిన ఎల్లయ్య , వార్డ్ సభ్యులు ఐలా పరుశరాములు, పసుల కిష్టయ్య, గోదారి రోజరాణి, ఎండి. అంజాత్ పాషా, మబ్బు రేఖ, పసుల నాగరాజు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అయోడిన్ లోపంతో వచ్చే రుగ్మతులపై అవగాహన

- 6 నుండి 12 సంవత్సరాల వయసు గల పిల్లలకు గాయిటర్ పరీక్షల నిర్వహణ
- అయోడిన్ కలిగిన ఉప్పునే వాడాలి
- పల్లె దవాఖాన డాక్టర్ వాణి



దంతాలపల్లి,ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): అయోడిన్ కలిగిన ఉప్పుని మాత్రమే వాడాలని పెద్దముప్పారం పల్లె దవాఖాన డాక్టర్ వాణి అన్నారు.శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశానుసారం పెద్దముప్పారం గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయ అయోడిన్ లోపం వ్యాధి నియంత్రణ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేసి 6 నుండి 12 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు గాయిటర్ పరీక్షలు చేసి,పిల్లలు వారి ఇంటి దగ్గర నుంచి తీసుకువచ్చిన ఉప్పు శాంపిల్స్ టెస్టింగ్ కిట్టు ద్వారా అయోడిన్ (పిపిఎం) సూచికను రిజిస్టర్ చేసి ప్రతి ఐదు మంది పిల్లలలో ఒకరి ఉప్పు శాంపిల్ చొప్పున మొత్తము 90 మంది పిల్లల నుండి 18 శాంపిల్స్ సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మహబూబాబాద్ జిల్లాకి పరీక్ష నిమిత్తం పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోడిన్ కలిగిన ఉప్పుని వాడుతూ ఏడాదిలో ఒక్కసారి థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలని,గర్భిణులు,చిన్నపిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ గ్రంధి దెబ్బతింటే హైపో థైరాయిడిజం,హైపర్ థైరాయిడిజం, గాయిటర్ వంటి సమస్యలు తలెత్తుతాయని, ఒక్కోసారి థైరాయిడ్ క్యాన్సర్ వంటి అరుదైన వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని, వీటిని ఆదిలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చు అన్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు,చేపలు,చికెన్, కోడిగుడ్లు,చిక్కుళ్ళు వంటి ప్రోటీన్లు అధికంగా ఉండే సమతుల ఆహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ భీమా నాయక్, చలపతిరావు, ప్రధానోపాధ్యాయులు ధరావత్ కిషన్,సిస్టర్స్ సుమతి, సంధ్య, ఆశాలు అరుణ,పద్మ,భద్రమ్మ,డివి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నెల్లుట్ల గ్రామంలో వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఘనంగా ప్రారంభం



లింగాలఘణపురం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌ను శుక్రవారం గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మరియు ప్రముఖ నాయకులు పొన్నాల బుచ్చిరెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజల సౌకర్యార్థం, వివాహాలు మరియు ఇతర శుభకార్యాల నిర్వహణ కోసం ఈ ఫంక్షన్ హాల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి వసతులు కల్పించడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ వేడుకలో నెల్లుట్ల ఉపసర్పంచ్ దామర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటే వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి, నాయకులు చిట్ల తిరుమల రెడ్డి, కొమ్మరాజుల నరసింహులు మరియు ఇతర గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పర్యవేక్షించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్(సూర్య): అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నీ పర్యవేక్షించి శ్రీనివాస్ మాట్లాడుతూ బోదకాలు ఉన్నవారు తప్పకుండా డాక్టర్ సంప్రదించి మందులు వాడాలని తెలిపినారు కాలు వాపు ఉంది అని తెలిసి కూడా డాక్టర్ను సంప్రదించకపోవడం జబ్బును పెంచుకోవడం అని వారు తెలిపినారు. ఇద్దరు బోదకాలు వ్యాధి ఉన్న వారిని గుర్తించి డాక్టర్ కి చూపించి మందులు వాడేలా చేయడం జరిగిందని తెలిపినారు బోదకాలు ఉన్నవారు గుర్తుపట్టకుండా ఉండి వాపు అనుకుంటే అది పొరపాటు వ్యాధి లక్షణాలు ఎక్కువైనప్పుడు వారిని క్యూలెక్స్ దోమ కుట్టి మరొక ఆరోగ్యవంతున్ని కుట్టినప్పుడు ఆ బోదకాలు వ్యాధి సోకే ప్రమాదం ఉందని తెలిపినారు కాబట్టి వాపు వచ్చి తగ్గకుండా ఉండి అలానే ఇబ్బంది కలిగినప్పుడు డాక్టర్ సంప్రదించి పరీక్షించుకొని బోదకాలుకు డి ఈ సి టాబ్లెట్ను వాడాలని కోరినారు అలాగే రిజిస్టర్స్ ను ల్యాబ్ పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక హెల్త్ ఎడ్యుకేషన్ పురుషోత్తం గారు ఏఎన్ఎమ్స్ ఆశాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే సుఖవంతమైన జీవితం: చెన్న మల్లారెడ్డి




మహబూబాబాద్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్‌లోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. మధ్యవర్తిత్వ కేంద్ర న్యాయవాది వై. చెన్న మల్లారెడ్డి రాజీమార్గం ద్వారా కోర్టు కేసులు ఉచితంగా పరిష్కరించుకోవచ్చని వివరి ంచారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. జాతీయ యువత రీల్/లఘు చిత్రాల పోటీల వివరాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బలరాం నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన ఖానాపురం అంగడి

- రిబ్బన్ కట్ చేసి అంగడిని ప్రారంభించిన సర్పంచ్ దాసరి రమేష్
- భారీగా హాజరైన గ్రామ ప్రజలు,పెద్దలు,పలు రకాల వ్యాపారస్తులు



ఖానాపూరం ఫిబ్రవరి 20, సూర్య (మేజర్ న్యూస్) : ఖానాపూరం అంగడితో కొత్త ధనాన్ని సంతరించుకున్న ఖానాపురం గ్రామ వీధులు కూరగాయల సంతకు కేవలం 10 రూపాయలు, పశువులకు 35 రూపాయలు మాత్రమే. వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామానికి ఆర్థిక వనరులు సమకూర్చడమే లక్ష్యం ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సర్పంచ్ దాసరి రమేష్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, గ్రామానికి ఆర్థిక వనరులు సమకూర్చాలని సంకల్పంతో ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అంగడిని నేడు శుక్రవారం అంగడిని సర్పంచ్ దాసరి రమేష్ పాలకవర్గం గ్రామ ప్రజల నడుమ రిబ్బ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నేడు అంగడిని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం నాడు ఖానాపురం మండల కేంద్రంగా నిర్వహించే వారపు సంతలో కూరగాయలు చిరు వ్యాపారులకు కేవలం 10 రూపాయలు, పశువులకు 30 రూపాయలు రహదారితో అంగడిని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అంగడిని ఖానాపురం పరిసర ప్రాంత ప్రజలు, నర్సంపేట నియోజకవర్గం ప్రజలు వ్యాపారులు చిరు వ్యాపారులు,బేరం చేసే వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగడి నిర్వహణ మొత్తం ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు చూసుకుంటారని తెలిపారు. ఖానాపురం చుట్టుప్రక్కల పల్లెలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వ్యాపారం సమృద్ధిగా నడుస్తుందని దీనిని వ్యాపారస్తులు సద్వినం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉప్పు రాజు నిర్వాణ కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, గుండ్లపల్లి విజయ్, చలికంటి మల్లికార్జున్ సభ్యులు కందుల రమాదేవి కామిశెట్టి లక్ష్మి శాఖమూరి ముఖేష్ చౌదరి భూక్య స్రవంతి ఈలపొంగు కొమరమ్మ తోటకూరి సంధ్య గుండ్లపల్లి మంజుల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ సర్పంచులు పరుచూరి సుబ్బారావు తక్కలపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీలు బోడ పూలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్ పెద్ద ఎత్తున గ్రామస్తులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

- ద్వితీయ స్థానంలో బహుమతి సాధించిన ఈశ్వర ప్రసాద్
- ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజయ్య





దంతాలపల్లి,ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన దివ్యాంగుల అథ్లెటిక్ పోటీల్లో మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17 న హైదరాబాద్ లో నిర్వహించిన దివ్యాంగుల అథ్లెటిక్ రాష్ట్ర స్థాయి లాంగ్ జంప్ పోటీల్లో పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ముక్కెర ఈశ్వర ప్రసాద్ ఉత్తమ ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడని,విద్యార్థికి మెడల్,ప్రశంసా పత్రాన్ని అందించినట్లు,రాష్ట్ర స్థాయిలో లాంగ్ జంప్ పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతి సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చినందుకు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,తోటి విద్యార్థులు ఈశ్వర ప్రసాద్ ని అభినందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు

- మార్చి మొదటి వారంలో గాలికుంటు టీకాలు
- గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలి
- దంతాలపల్లి పశువైద్యాధికారి డాక్టర్ నౌసిన్



దంతాలపల్లి,ఫిబ్రవరి 20మేజర్ న్యూస్ (సూర్య):గేదెలు,గొర్రెలు, మేకల పెంపకం రైతులు గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని దంతాలపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ నౌసిన్ అన్నారు. శుక్రవారం కోళ్ల పెంపకం దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి మొదటి వారంలో చేపట్టనున్న గాలికుంటు టీకాల కార్యక్రమంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశువులకి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది. మధుకుమార్, రాజేందర్,గోపాల మిత్ర వెంకన్న,శోభ,రైతు చిల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా మ్యాపింగ్

- జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు
- తహసీల్దార్ ఎన్. రమేశ్ -ఎంపిడిఓ వి. అద్వైత





ఖానాపురం ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్ : జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఎస్.ఐ.ఆర్. లో భాగంగా ప్రస్తుతం ఓటరు జాబితాలో ఉన్న ఓటరులను 2002 ఓటరు జాబితాలో ఉన్న ఓటరులకు మ్యాపింగ్ చేసి వారి పిల్లలను ప్రోజెని చేయనైనది. దీనిలో భాగంగా మన మండలం లో చిలకమ్మ నగర్ పోలింగ్ కేంద్రం నంబర్ 107 లో హౌస్ టు హౌస్ సర్వే చేయడం జరిగింది. దీని లో భాగంగా మొత్తం 16 బృందాలు గా ఏర్పడి ఈ సర్వే ను 3 గంటలలో పూర్తి చేయడం జరిగింది. ఈ సర్వే లో మండల తహసీల్దార్ ఎన్. రమేశ్, ఎంపిడిఓ వి. అద్వైత , ఏఎస్ఓ సుగుణ, ఎమ్ఆర్ఐ గాయత్రి, ఎఆర్ఐ స్వామి, జిపిఓ లు నాగరాజు,రమేశ్, మహేందర్, అనిల్, వెంకటేశ్వర్లు, స్వరూప, స్వప్న, హైమావతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, బిఎల్ఓ రవి, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెన్నం కుటుంబాన్ని ఓదార్చిన కాంగ్రెస్ నేతలు



గార్ల, 20 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) బిగ్ టివి (గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డిల తండ్రి వెన్నం రాఘ వెందర్ రెడ్డి ఈ నెల 11న, మృతి చెందిన సమాచారం తెలుసుకోని, రెడ్యాల గ్రామంలోని వారి నివాసానికి ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, ఆ పార్టీ జిల్లా-మండల నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, గుండా వెంకట్ రెడ్డి, గార్ల మండల మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ నాయక్, పల్తీయ కిషన్ నాయక్, గంధసిరి వీరన్న గౌడ్, భూక్యా నాగేశ్వరరావు నాయక్ లు చేరుకొని, స్వర్గీయ వెన్నం రాఘ వెంద్రా రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులార్పించారు. రాఘ వెంద్రా రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని, మృతుని కొడుకులను అక్కున చేర్చుకొని ఓదార్చారు.



# చదువుతో పాటు క్రీడాల్లో విద్యార్థులు రాణించాలి

## - సర్పంచ్ పార్వతి హతీరామ్ నాయక్ పిలుపు





గార్ల, 20 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్)విద్యార్థిని-విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలని గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ భానోత్ పార్వతి హతీరామ్ నాయక్ పిలిపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో సర్పంచ్ అధ్యక్షతన "వీడుకోలు, క్రీడా దినోత్సవాన్ని" పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యధికంగా పేద కుటుంబాలకు చెందిన పిల్లలను మాత్రమే చేరుతారని, అట్టి కళాశాలల్లోని అధ్యాపకులు ప్రభుత్వ శిక్షణ పొందిన అక్షర నిపునులు ఉంటారని గుర్తించి, విద్యార్థులు పట్టుదలతో చదువుతో పాటు క్రీడాల్లోను రాణించాలని ఆమె కోరారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు ఎడ్ల అప్పయ్య యాదవ్, మాలోత్ శివ నాయక్, సర్పంచ్ భానోత్ పార్వతి హతిరామ్ నాయక్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఇస్లావత్ చాంప్లా నాయక్, జి సుజాత, అడపాల ప్రసాదరావు, వేముల రవీందర్, భానోత్ జ్యోగ్యా నాయక్, పొడుగు సోమన్న, తోట నాగేశ్వరరావు, ఉష్కమల శ్రీనివాస్, ఎన్వి రమణ, ముత్తయ్య, విద్యార్థిని-విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఘనంగా సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలు

- సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలి.
- సేవాలాల్ ఉత్సవాలు నిర్వహించడానికి పదివేల కోట్లు బడ్జెట్ను కేటాయించాలి .
- పార్లమెంటు ఆవరణంలో సేవలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.
- నంగారాబేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు రామన్న నాయక్.



బచ్చన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ భవన్ లో బంజారా లంబడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 287 జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. సేవాలాల్ మహారాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ధారావత్ గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు ఇందల్ రాథోడ్ జాతీయ కార్యదర్శి అధ్యక్షులు వెంకట్, స్వామి వివేకానంద యోగా ఫౌండేషన్ చైర్మన్ జగన్ తేజస్విని రెడ్డి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ. సేవాలాల్ మహారాజ్ జయంతిని ఉద్దేశించి ఎల్ హెచ్ పి పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గణేష్ నాయక్ మాట్లాడుతూ సేవలల్ మహారాజు జయంతి నాడు భారతదేశం మొత్తం సెలవుదినంగా ప్రకటించి ఉత్సవాలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం 10 000 కోట్ల రూపాయలు బడ్జెట్ ను కేటాయించాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని డిమాండ్ చేయడం జరిగింది సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని పార్లమెంటు ఆవరణంలో పెట్టాలి లకిష బంజారా మహారాజ్ ఫోటోలు పార్లమెంట్ సెంట్రల్ హాల్ పెట్టాలి వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీ, బిసి ఎన్ టి,డి ఎన్ టి, వి జె ఎన్ టిలో ఉన్న వారిని ఎస్ టి కాస్ట్ లోకి తీసుకురావాలి గోర్ బోలి బంజారా భాషను భారత రాజ్యాంగం షెడ్యూల్ 8 లో చేర్చాలి ఆంధ్రప్రదేశ్లో ఉన్న అతిరామ్ బోదాసి యొక్క భూములను పరిరక్షించి మటమాస్తులను కబ్జాదారుల నుండి కాపాడాలి అని వారు కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జి వి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు సుశీల బాయ్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ రామన్న నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జాహీద్ దేవేందర్ నాయక్,మహిళా విభాగం రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షురాలు పిన్నబాయి, ఉపాధ్యక్షురాలు దేవి భాయ్, ప్రధాన కార్యదర్శి మాలోతు అభిలాయి, బిక్షపతి నాయక్, ఓయూ జేసీసీ అధ్యక్షులు లంబాడి జేసీసీ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ నాయక్, భాస్కర్ నాయక్, గంగా నాయక్, గోపాల్ నాయక్, లోకేష్ నాయక్, రవీందర్ నాయక్,వినోద్ నాయక్, మురళి నాయక్, యువజన ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ, ప్రైమరి పాఠశాల పరిశీలన

- ఎంపీడీఓ అద్వైత



ఖానాపురం ఫిబ్రవరి 20,సూర్య మేజర్ న్యూస్ : చిలక్మనగర్ గ్రామపంచాయతీ సందర్శించి ఈ జి ఎస్ పనుల కోసం లేబర్ను మొబైలెస్ చేయడం జరిగింది.జీపీ నర్సరీ సందర్శించి మొక్కల పెంపకం పై తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.ప్రైమరీ పాఠశాల మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలని పరిశీలించడం చేయడం జరిగింది. పాఠశాలలో ఫ్యాన్ సౌకర్యం కూడా లేదు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని సూచించడం జరిగింది. 3.రెండు అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా పోస్ట్ ఖాళీగా ఉంది.గుడ్లు రెండు అంగన్వాడీ కేంద్రాల్లో సరఫరా నెల రోజులుగా లేదు. దీనిపై సీడీపీఓ తో మాట్లాడడం జరిగింది.5. ఫ్యాన్ ఏర్పాటు చేసి, పుస్తకాలు వినియోగించి నాణ్యమైన విద్య అందించాలని తెలిపాను.సర్పంచ్ బి. నరేష్, పంచాయతీ సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు. చిలకమ్మనగర్ గ్రామంలో సిగ్నల్ కోసం బి ఎస్ ఎన్ ఎల్ ఆఫీస్ కీ లేఖ రాసి సెల్ టవర్ ఏర్పాటుకు ప్రయత్నిస్తానని చెప్పడం జరిగింది.

## గౌడ కులస్తులకు సపోర్ట్ చేస్తున్న నాయి బ్రాహ్మణ కుల ద్రోహులు చర్చకు రావాలి



నల్లబెల్లి ,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ నాయి బ్రాహ్మణ హక్కుల రక్షణ సమితి మండల కన్వీనర్ తంగేళ్ల భాస్కర్ మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రం లో గౌడ కులస్తులు నాయి బ్రాహ్మణులను క్షవుర వృత్తి చేయొద్దంటూ తీర్మానం చేసి నాయి బ్రాహ్మణుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారు నల్లబెల్లిలో కొందరు నాయి బ్రాహ్మణులతో కుమ్మక్కై మిగతా నాయి బ్రాహ్మణులను అవమాన పరుస్తున్నారు. గౌడ కుల పెద్ద మనుషులు అయినటువంటి సట్ల శ్రీనివాస్ సట్ల రమేష్ ఇరువురు కలిసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. పెండ్లిళ్ల కు మరియు కర్మకాండలకు పనిచేయవద్దంటూ వారి యొక్క కుల సంఘం పేర్లతో పనులు చేయనివ్వడం లేదు మరి వీళ్ళు ఇతరుల భూములలో తాటి చెట్లు ఎందుకు ఎక్కుతున్నారు. వీరికి ఒక హక్కు మాకు ఒక హక్కా ఇదేం న్యాయం వీళ్ళు మా హక్కుల ను కించపరిచే విదంగా ప్రవర్తిస్తే బుద్ధి చెప్పుతాం వీరికి దమ్ము ధైర్యం ఉంటే మేము చేసిన తప్పు ఏంటో నలుగు రి లోకి రావాలని వచ్చి నిరూపించాలని సవాల్ విసురుతున్న రాజకీయ కక్షతో వ్యక్తిగత కక్షతో మా కుల కట్టుబాట్లను వ్యతిరేకించడం సిగ్గు చెటు మీకు మీకు కొమ్ము కాస్తున్న కొందరు నాయి బ్రాహ్మణులకు బహిరంగ చర్చకు రావాలని కోరుతున్నాం .

## అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి అగ్రికల్చర్ ఇన్నోవేషన్ అవార్డు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ సూర్య): గ్లోబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ముంబైలో శుక్రవారం నిర్వహించిన 'అగ్రికల్చర్ ఇన్నోవేషన్ కాంగ్రెస్ అండ్ అవార్డ్స్--2026' కార్యక్రమంలో ములుకనూర్ సొసైటి అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి అగ్రికల్చర్ ఇన్నోవేషన్ అవార్డు ప్రదానం చేశారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలు ప్రవేశపెట్టడం, ఖచ్చితమైన వ్యవసాయ విధానాల అమలు, సేంద్రియ పద్ధతుల ప్రోత్సాహం, నీటి సంరక్షణ చర్యల్లో విశేష కృషి చేసినందుకు ఈ పురస్కారం అందించారు. ఈ అవార్డును పార్థ ప్రతిమ్ దాస్, పీజీఐ అసోసియేట్స్ చీఫ్ కన్సల్టెంట్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యవసాయ నిపుణులు, ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డిని అభినందించారు.

# తరిగొప్పుల కేజీబీవీకి కంప్యూటర్లు బహుకరణ



తరిగొప్పుల ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీ మేనేజర్ రాపాక స్వాతి మరియు సి ఎస్ ఆర్ కోఆర్డినేటర్ రాపాక నాగరాజు అన్నారు శు క్రవారం రోజున తరిగొప్పుల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఇన్ఫోసిస్ మేనేజర్ స్వాతి మరియు కోఆర్డినేటర్ నాగరాజులు హాజరై పాఠశాలకు కంప్యూటర్లను బహుకరించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరింత అందిపుచ్చుకోవాలని సదుద్దేశంతో వారికి ఉపయోగపడే కంప్యూటర్లు అందించాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటే పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలుగుతారని వారు తెలిపారు బాలికలు మరియు మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్చుకుంటే ఆర్థికంగా మంచి ఉన్నత స్థితిలో ఉండడమే కాకుండా రాబోయే రోజుల్లో వారి కుటుంబానికి కూడా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని వారు తెలిపారు విద్యార్థులు ఉద్దేశించి వారు మాట్లాడుతూ మీరందరూ ఈ కంప్యూటర్ల పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని చక్కని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జి సి డి వో గౌసియా బేగం పాఠశాల ఉపాధ్యాయులు ఉపేంద్ర కవిత సంధ్యారాణి సరస్వతి ఉషారాణి స్వరూప మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలి...

– వినతిపత్రం అందజేత..



కేసముద్రం,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వరదలు వచ్చి కేసముద్రం మండలంలో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏఈఓ మంగ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ యు పార్టీ మహబూబా బాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడు తూ.. గత 2025 సంవత్సరంలో ఖరీఫ్ పంటలప్పుడు వచ్చిన వరదల మూలంగా రైతుల పంటలు దెబ్బ తిన్నాయని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జరిగిన పంట నష్టాన్ని సైతం వ్యవసాయ అధికారులు సర్వేలు చేశారని,సర్వే చేయించి కాలం గడిచిపోతున్నా ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద డబ్బులు ఇవ్వలేదని, తక్షణమే నష్టపరిహారాన్ని రైతుల ఖాతాలలో జమ చేయాలని అన్నారు.ఈ విషయాన్ని వ్యవసాయ అధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుకొస్తు న్నామని కంచ వెంకన్న తెలిపారు.ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే దశలవారీగా పోరాటాలు చేపడతామని కంచ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఎంసీపిఐయు పార్టీ మండల సహాయ కార్యదర్శి బొల్లోజు రామ్మోహన చారి, ఏఐసీటియు కార్మిక సంఘం నాయకులు మాచర్ల వెంకన్న,కంచ అశోక్, ఎసళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర లేక రోడ్డుపై టమాటాల పంపిణీ



కొత్తగూడ ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్ (సూర్య) : రైతు కష్టానికి ఫలితం దక్కలేదు. చెమటోడ్చి పండించిన పంటకు కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో రైతులు ఆవేదన చెందారు. టమాటా ధరలు పాతాళానికి పడిపోవడంతో, దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవడం ఇష్టం లేక. తన పంటను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసి నిరసన వ్యక్తం చేశారు.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో టమాటా ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. మార్కెట్కు తీసుకెళ్తే రవాణా ఖర్చులు కూడా వచ్చేలా లేవని గూడూర్ మండలం భూపతిపేట కు చెందిన రైతులు పోగుల కొండ సారయ్య, మోహన్,గుజ్జ సురేందర్ మూడు ఎకరాలలో టమాట పంట వేయగా మూడు లక్షల నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటను రోడ్డు పాలు చేయడం కంటే, తోటి ప్రజలకు పంచిపెడితే వారి ఆకలి తీరుతుందని భావించిన సదరు రైతులు.. దాదాపు 50 పెట్టెల నిండా టమాటాలను తీసుకొచ్చి ఉచితంగా పంపిణీ చేశారు.ఉచితంగా టమాటాలు ఇస్తున్నారని తెలియడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు పెద్ద ఎత్తున తరలివచ్చి టమాటాలను తీసుకెళ్లారు.నెలల తరబడి కష్టపడి, వేల రూపాయల పెట్టుబడి పెడితే.ఇప్పుడు మార్కెట్లో కిలో రెండు రూపాయలు కూడా అడగడం లేదని, కనీసం కోత కూలీలు కూడా రావడం లేదని ఆ రైతు కన్నీటి పర్యంతమయ్యారు.ప్రభుత్వం స్పందించి టమాటా రైతులకు మద్దతు ధర ప్రకటించాలని, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు కల్పించాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవైపు ధరలు లేక రైతు కన్నీరు పెడుతుంటే, మరోవైపు వారి ఉదారతను చూసి ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.



# వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని మోకాళ్లపై మెట్లు ఎక్కిన బొడ్డు ప్రవీణ్





బచ్చన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్( సూర్య) బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి దేవస్థానం సిద్దులగుట్ట లోన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి సీఎం కావాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని బొడ్డు ప్రవీణ్ 100 దేవాలయాల్లో మొక్కోవడం జరిగిందని 94వ దేవస్థానలను మొక్కుకొని 95వ దేవస్థానం మండలం బచ్చనపేటలోని కొడవ టూరు దేవస్థానంలో ముక్కోడం జరిగినది జగనన్న సీఎం కావాలని ముఖాలపై మెట్లకి ఒక్కో మెట్టుకు ఒక్క కొబ్బరికాయ కొట్టడం జరిగినది జగనన్న పేరు మీద అర్చన మరియు ప్రత్యేక పూజలు చేయడం జరిగినది జగనన్న రెండోసారి సీఎం కావడం దేవుని ఆశీస్సులు ప్రజల ఆశీస్సులు జగనన్న కుండాలని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు జగనన్నకు ఉండాలని ముక్కోవడం జరిగినది రేపటినుండి ఏడుపాయలు కొండగట్టు వేములవాడ భద్రాచలం విజయవాడ దుర్గమ్మ తల్లికి మొక్కులు చెల్లించడం జరుగుతుందని అనంతరం జగనన్నను కలవడం జరుగుతుందని తెలిపారు.

# విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

**- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
**- ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్**







మరిపెడ,ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలనే ముఖ్య ఉద్దేశంతోనే ఎన్ఎస్-ఎస్ కార్యక్రమాలు చేపడుతున్నామని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు.తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల (బాలుర),మరిపెడ కళాశాల ఆధ్వర్యంలో ఆనేపురం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం కళాశాల ప్రిన్సిపల్ కె.ఉమారాణి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.ప్రచేతన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ ప్రత్యేక శిబిరం 7 రోజులు పాటు పలురకాల కార్యక్రమాలు నిర్వహించబడును.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్సకట్ల అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సమాజాభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు.యువతలో సేవాభావం,సామాజిక బాధ్యత,నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత,ఆరోగ్యం,విద్య,పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అలాగే సమాజాన్ని వెనక్కి నెట్టే మూఢనమ్మకాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ దుర్వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని సూచించారు.బాల కార్మికత్వం,లింగ వివక్ష, సామాజిక అసమానతలు వంటి సామాజిక రుగ్మతల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.ప్రిన్సిపల్ ఉమారాణి మాట్లాడుతూ ఈ ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెరుగుతుందని, గ్రామాభివృద్ధికి కళాశాల గ్రామ అనుబంధం మరింత బలపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రచేతన్,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.సరిత,గ్రామ సర్పంచ్ వసుమతి యాకన్న,మాజీ సర్పంచ్ వీరన్న,గ్రామ సెక్రటరీ రామోజీ,స్కూల్ హెచ్ఎం పాషా,అధ్యాపకులు సిబ్బంది,ఎన్ఎస్ఎస్, విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో 'అడ్వాన్స్డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్' ప్రారంభం

వరంగల్, ఫిబ్రవరి 20 ,మేజర్ న్యూస్ సూర్య, మెడికవర్ హాస్పిటల్ వరంగల్ దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక చికిత్స అందించేందుకు "అడ్వాన్స్డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్"ను ప్రారంభించారు. క్లినిక్‌లో వెన్నునొప్పి, నరాల నొప్పి, మోకాళ్ల నొప్పి , క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించబడతాయి. క్లినిక్‌కు స్పెషలిస్ట్ పెయిన్ ఫిజిషియన్ డా. వాసు ప్రకాష్ మరియు కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్యులు డా. దీపక్ నాయకత్వం వహిస్తున్నారు. వారు ప్రతి రోగిని సమగ్రంగా పరిశీలించి, వారి పరిస్థితికి అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళికను రూపొం దిస్తారు. అవసరమైతే సంబంధిత స్పెషాలిటీ విభాగాల సహకారంతో చికిత్స అందించబ డుతుంది. క్లినిక్‌లో తీవ్రమైన వెన్నునొప్పి, చేతులు లేదా కాళ్లకు వ్యాపించే నరాల నొప్పి, వెన్నెముక సమస్యల వల్ల కలిగే మొద్దుబారడం లేదా బలహీనత, దీర్ఘకాలిక మోకాళ్ల నొప్పి మరియు క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులకు చికిత్స అందించబడుతుంది. అదనంగా, క్యాన్సర్ నొప్పితో బాధపడుతున్న రోగుల సౌకర్యం మరియు జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడానికి పెయిన్ మరియు ప్యాలియేటివ్ మెడిసిన్ సేవలు కూడా అందు బాటులో ఉంటాయి. శస్త్రచికిత్సకు అనుకూలం కాని రోగులు, శస్త్రచికిత్స చేయించు కోవాలనుకోని వారు, ఇప్పటికే శస్త్రచికిత్స చేసిన ప్పటికీ నొప్పి కొనసాగుతున్న వారు మరియు క్యాన్సర్ నొప్పికి సహాయక చికిత్స అవసరమైన రోగులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. క్లినిక్‌లో అడ్వాన్స్డ్ నాన్-సర్జికల్ , మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలు, ముఖ్యంగా రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి ఆధునిక చికిత్సలు, సమగ్ర పెయిన్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అందించబడతాయి.




## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

**- డిఎంహెచ్వో అప్పయ్య**



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో నేడు నిర్వహించనున్న మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ డిఎంహెచ్వో ఏ. అప్పయ్య కోరారు. శుక్రవారం ఆయన శిబిర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి 8 విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు సేవలందించనున్నట్లు వెల్లడించారు. జనరల్ మెడిసిన్, ఎముకల వైద్యం, స్త్రీ రోగ విభాగం, చర్మవ్యాధులు, కంటి, చెవి-ముక్కు-గొంతు, పిల్లల వైద్యం, శస్త్రచికిత్స విభాగాలకు చెందిన నిపుణులు రోగులను పరీక్షించనున్నారు. అవసరమైన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, మండల యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్, వైద్యాధికారులు డా. రెహమాన్, డా. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ కో, జిలేష్ పవర్ జనరేషన్ వారి ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణి



కొడకండ్ల ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ. కొడకండ్ల మండలం లోని గ్రీన్ కోర్ జిలేష్ పవర్ జనరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కొడకండ్ల లో చదువుచునచ్చున్న 56 మంది విద్యార్థులకు వచ్చే వేసవి కాలంలో విద్యార్థులు త్రాగు నీటికి ఇబ్బంది రాకుండా ఉండాలని స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కో ప్రతినిధులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు సహకరించడం చాలా గొప్ప విషయం. గ్రీన్ కో ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్ వేణు కవిత వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా గ్రామ సమాఖ్య భవనానికి భూమిపూజ



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న "మదర్ థెరిస్సా గ్రామ సమాఖ్య సంఘం" భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ గజ్జల సృజన రమేష్ భూమిపూజ నిర్వహించారు. మహిళా సంఘాలకు స్వంత భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ భవనం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నూతన భవనం పూర్తయితే మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించుకునే వీలుంటుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే గ్రామాభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలు అధైర్యపడొద్దు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంది

## - బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఝాన్సీ రెడ్డి





దేవరుప్పుల ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహ్మద్ అబ్బాస్ అలీ మరణించగా వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత పూర్ణచందర్ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి పూలుచల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఓడపెల్లి యాకయ్య గత వారం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దేవరుప్పుల మండలంలో పలు బాధిత కుటుంబాలను వేరువేరుగా సందర్శించి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాలలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి, మండల ఎస్సి మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు మహ్మద్ గులాం రసూల్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య మాజీ ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ హుస్సేన్ గ్రామ ఉపసర్పంచ్ పులిపంపుల భాస్కర్ వార్డు సభ్యులు హరీష్ అశోక్,మండల నాయకులు బోనగిరి యాకస్వామి ఓడపెల్లి రవి దుద్దుల పరుశరాములు జక్కుల గంగరాజు రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి దుద్దుల సత్తయ్య మహ్మద్ షబ్బీర్ రామచంద్రు నర్సిరెడ్డి సురేష్ నిఖిల్ ఉపేందర్ యాకన్న ఆయా గ్రామాల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తురక కాశ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకం

## - సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు.



ఆత్మకూరు,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తురక కాశ బండ కొట్టే కార్మికులు, అత్యంత వెనుకబడిన కులాల్లో ఒకటైన ఈ సామాజిక వర్గాన్ని గుర్తించి మైనార్టీ శాఖ బడ్జెట్‌లో ప్రత్యేక సంక్షేమ పథకం ఏర్పాటు చేసినందుకు సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా తురక కాశ కార్మికుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుంది. వారి జీవనోపాధికి పనిముట్లు, జెనరేటర్లు మంజూరు చేస్తూ 'తురక కాశ' పేరుతో ప్రత్యేకంగా రూపొందించారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఉన్న ఈ కార్మికుల ఉపాధికి ఇది మంచి మద్దతుగా ఉంటుందని సయ్యద్ వలి హర్షం వ్యక్తం చేశారు.గత తొమ్మిది సంవత్సరాలుగా సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేసి మునుపటి పాలకులకు ప్రత్యేక పథకం కోరి విన్నవించినా విస్మరించారని, కానీ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తమ హక్కులను గుర్తించి చేర్చినందుకు సంతోషం అని చెప్పారు. మైనార్టీ శాఖ మంత్రి ఎండి అజారుద్దీన్ లకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తురక కాశ సోదరులు ఈ పథకాన్ని పొందడానికి అర్హులైన వారంతా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని వలి కోరారు.

# యలందర్ రెడ్డి - కృష్ణవేణి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్) : జనగామ జిల్లా కేంద్రంలోని షామీర్‌పేట అతిథి ఆశ్రమంలో యలందర్ రెడ్డి – కృష్ణవేణి దంపతుల పెళ్లిరోజు వేడుకలు అత్యంత అర్థవంతంగా జరిగాయి. ఆడంబరాలకు పోకుండా, సేవా దృక్పథంతో మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆశ్రమ చిన్నారులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజంలో తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఇలాంటి శుభకార్యాల సమయంలో పేదలకు, అనాథలకు తోడ్పాటునందించాలని కోరారు. యలందర్ రెడ్డి – కృష్ణవేణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారుల మధ్య అన్నదానం చేయడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. ఆశ్రమ చిన్నారులకు కడుపునిండా భోజనం పెట్టి, వారితో కలిసి సమయాన్ని గడపడం ద్వారా ఈ పెళ్లిరోజు వేడుకలకు ఒక ప్రత్యేక గుర్తింపు లభించింది.ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగ కౌశిక్, సభ్యులు వెంపటి అజయ్, పరుశరాములు, అనిల్ మరియు ఇతర సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



దేవరుప్పుల ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సారథ్యంలో పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నందుకు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు కాడబోయిన గణేష్ మహమ్మద్ గులాం రసూల్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య మాజీ ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ హుస్సేన్ గ్రామ ఉపసర్పంచ్ పులిపంపుల భాస్కర్ వార్డు సభ్యులు హరీష్ అశోక్ మండల నాయకులు బోనగిరి యాకస్వామి ఓడపెల్లి రవి దుద్దుల పరుశరాములు జక్కుల గంగరాజు రెడ్డిరాజుల రమేష్ నీలారపు వెంకన్న దావెర అనిల్ దౌపాటి రవి దుద్దుల సత్తయ్య మహ్మద్ షబ్బీర్ రామచంద్రు నర్సిరెడ్డి సురేష్ నిఖిల్ ఉపేందర్ యాకన్న ఆయా గ్రామాల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహం తరలింపునకు యత్నిస్తే ఆందోళనలు తప్పవు!

## - ముల్కనూర్ అంబేద్కర్ కూడలిని జంక్షన్‌గా అభివృద్ధి చేయాలి

## - ముల్కనూర్‌లో అంబేద్కర్ సంఘం విస్తృత సమావేశం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలోని ముల్కనూర్ గ్రామంలో ఉన్న అంబేద్కర్ కూడలిని పూర్తి స్థాయి జంక్షన్‌గా అభివృద్ధి చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ ఎస్ఆర్టీ కళాశాలలో అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో దళిత, ప్రజాసంఘాల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముల్కనూర్ అంబేద్కర్ దిక్సూచిగా ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరిగిన అనేక ఉద్యమాలకు ఈ కూడలి పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి కేంద్ర బిందువుగా ఉన్న అంబేద్కర్ చౌరస్తాను రహదారి సదుపాయాలతో కూడిన జంక్షన్‌గా అభివృద్ధి చేస్తే రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రాంతీయ ప్రాధాన్యం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. జంక్షన్ ఏర్పాటు కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకున్నామని, త్వరలోనే సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేయనున్నామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని తరలించే ప్రయత్నం ఏదైనా జరిగితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. తమ డిమాండ్ నెరవేర్చే వరకు ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. జంక్షన్ ఏర్పాటుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సమస్యను వివరిస్తామని, తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు, యువజన ప్రతినిధులు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు.

# అభివృద్ధే లక్ష్యంగా కామారెడ్డిగూడెం గ్రామ సభ

- గ్రామ సర్పంచ్ చింత రవి
- మారేపెల్లి శంకరయ్య జ్ఞాపకార్థం సౌండ్ సిస్టమ్ మైక్ సెట్ బహుకరణ



దేవరుప్పుల ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం గ్రామ సర్పంచ్ చింత రవి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చింత రవి మాట్లాడుతూ గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో బడ్జెట్ చేసుకొని ప్రతి అంశాలను పరిష్కారం దిశగా మనం పని చేయాలని గ్రామంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామ పాలకవర్గం ముందు వుంటుంది అని తెలియజేశారు. గ్రామ అనుబంధ ప్రభుత్వ అధికారులతో ప్రతి డిపార్ట్మెంట్ పై చర్చ జరిపి రాబోయే రోజుల్లో మరింత మెరుగు పరుచుకోవాలనీ ప్రజలకు మరింత సేవలు అందించాలని తెలియజేశారు. అనంతరం మారేపల్లి శంకరయ్య రిటైర్డ్ ఉపాధ్యాయుల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీకి సౌండ్ సిస్టం మైక్ సెట్ బహూకరించారు. అందుకు గ్రామ పాలకవర్గం ప్రజలు వారి కుటుంబానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజలీ గృహనిర్మాణ శాఖ ఏఈ నర్సయ్య వ్యవసాయ శాఖ ఏఈఓ సాగర్, గ్రామ వివిధ శాఖల అధికారులు ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్ వార్డు సభ్యులు ఎల్లబోయిన గిరి యాదవ్ నర్సమ్మ , లక్ష్మి ఎల్లబోయిన నగేష్ హరీష్ అశోక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వార్డు అభివృద్ధికి కృషి చేయాలి...

- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి..
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్ సతీమణి

మరిపెడ,ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్(సూర్య): యువత రాజకీయాల్లో క్రియాశీలకంగా రాణించాలని,కాంగ్రెస్ ప్రభుత్వము యువతకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో 14 వ వార్డు నుంచి ఎన్నికైన కౌన్సిలర్ గా ఎన్నికైన జాటోతు సురేష్,ప్రమీల దేవి కి మర్యాదపూర్వకంగా కలువగా ఆమె యువ కౌన్సిలర్ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. రానున్న కాలంలో పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమాన్ని కూడా సమపాళ్లలో అందించేలా కార్యాచరణ రూపొందిస్తూ కలిసి ముందుకు సాగాలని సూచించారు.అత్యధిక మెజారిటీతో గెలిపించిన మునిసిపాలిటీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# సంఘం డైరీ మిల్క్ షాపును ప్రారంభించిన సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పార్చుకున్నా సంగం డైరీ నీ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ చంటి స్వామి, వార్డు సభ్యులు చీరబోయిన కుమార్, పత్తేం వెంకన్న,గార్లపాటి శిరీష, నక్క సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, షాజహాన్ ఊట్ల రాజేష్, వినయ్, రాము, సలీమ్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి



కొత్తగూడ ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలం లోని పోగుళ్లపల్లి గ్రామకబడ్డీక్రీడా కారులకు దుస్తులు పంపిణీ చేసిన కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుసుంకర బోయిన మొగిలి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గుడెలలోమంచి క్రీడా నైపుణ్యం కలిగిన యువత ఉన్నారన్నారు. గ్రామ యువత చెడు మార్గాలకు దూరంగా ఉన్నపుడ గ్రామాభివృద్ధిక ి దోహద పడుతుందాన్నారు. యువతకునేను కాంగ్రెస్ పార్టీఎప్పుడు. సహకారంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య మహా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బానోత్ రూప్ సింగ్ మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్ కోత్తగూడ మండల యూత్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, నోములప్రశాంత్,యాదవ్ పోగుళ్లపల్లి సర్పంచ్ నూనావత్ ఈర్య యూత్ లీడర్ కిరణ్ చరణ్లు పాల్గొన్నారు.

## జాతీయ వాలిబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర తరపుతో ప్రాతినిధ్యం వహిస్తున్న రాచమల్ల శృతి



నర్సింహులపేట ఫిబ్రవరి 20 సూర్యా మేజర్ న్యూస్. జాతీయ వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిథ్యం వహిస్తున్న రాచమల్ల శృతి. మండలంలోని జయపురం గ్రామం చెందిన రాచమల్ల శృతి డాటర్ ఆఫ్ విజయ్ కూతురు 46వ జాతీయ వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రంకు ప్రాతినిధ్యం వహించు నున్నట్లు ఈ పోటీలు ఈనెల ఫిబ్రవరి 24 నుండి మార్చ్ ఒకటో వరకు పశ్చిమబెంగాల్లో జరుగునున్నట్లు తెలిపారు. ఈనెల 16 నుండి 19వ తేదీ వరకు నిజాంబాద్ లో జరిగిన యూత్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న మందుల మమత వరంగల్ జిల్లా జట్టుకు ఆడి ద్వితీయ స్థానం పొందడం వల్ల మందుల మమత జాతీయ జట్టుకు తెలంగాణకు ఎంపిక చేయడం జరిగినది. మార్చ్ లో ఒరిస్సాలో ఈ పోటీలు జరుగును. ఈ ఇద్దరు ఎంపిక కావడం పట్ల వంగాల చారిటబుల్ ట్రస్ట్ తరఫున వంగాల ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ టీచర్ వీరారెడ్డి, రగోతంరెడ్డి, ఉప్పల్ రెడ్డి, జయపురం క్రీడాకారులు క్రీడాభిమానులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలు




మరిపెడ,ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్(సూర్య):నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సతీమణి డాక్టర్ జాటోత్ ప్రమీల తెలిపారు.శుక్రవారం ఆమె మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కార్గిల్ సెంటర్ ప్రొపరేటర్ శంకర్ (శంకర్ వాచ్ కో) నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్ స్టాల్ ను మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ స్వయం ఉపాధి రంగంలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాని ఆకాంక్షించారు.చేసే వ్యాపారంలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి దినదిన అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పానుగోత్ రాములు, జాటోత్ సురేష్,మెరుగు రాము,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల పేదలకు అన్ని అవకాశాలు కల్పించాలి

## - ఓసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు.



హసన్ పర్తి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య). అగ్ర కుల పేదల హక్కుల సాధనకై 23 వ తేదీ సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన ఛలో ఢిల్లీ మహాధర్నాను విజయవంతం చేయాలని ఓసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. హసన్ పర్తిలో శుక్రవారం ఆర్య వైశ్య సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన ఎనిమిది దశబ్దాలుగా ఎలాంటి రిజర్వేషన్లకు నోచుకోక చాలీచాలని ఆదాయంలో కుటుంబ పోషణ భారమై గుమస్తాలుగా, వీధి వ్యాపారులుగా, కూలీలుగా కాలం వెళ్ళదీస్తున్న పేదలకు న్యాయం చేయాలని ఓ.సి జె.ఏ.సి గా ఏర్పడి చేసిన పోరాట ఫలితంగా కేంద్రం విద్య, ఉద్యోగ, ఉపాధిలో పది శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇవ్వగా, దీనిపై కూడా కొంత మంది విమర్శలు చేయడం బాధాకరమని, దేశ వ్యాప్తంగా ఈ డబ్ల్యూ ఎస్ పటిష్ట అమలుకు జాతీయ స్థాయిలో కమీషన్ ఏర్పాటు చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ కాల పరిమితి 5 సంవత్సరాలకు పెంచాలని, ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని, విద్యా, ఉద్యోగ, పోటీ పరీక్షల్లో వయో పరిమితి పెంచాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని అగ్ర కుల పేదలకు వర్తింపచేయాలని, ప్రస్తుతం 50 శాతం మించకుండా ఓసి లకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, పండించిన పంటకు రైతే ధర నిర్ణయించుకునేలా చట్టం తేవాలని, రైతు భీమా వయో పరిమితి 70 సంవత్సరాలకు పెంచాలనే డిమాండ్లతో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెలగందుల భీష్మనాథం, నాగమల్ల మాధవ శంకర్, అప్పని రమేశ్, నాగమల్ల సుధీర్, మంచెన శ్యాం సుందర్, సంద్రు నటరాజ్, అల్లెంకి శ్రీనివాస్, గౌరిశెట్టి వెంకన్న, సంద్రు సదాశివుడు, కట్కూరు కిరణ్, సంద్రు నిరోషా, కట్కూరు రాధ, సంద్రు జయశ్రీ, సంద్రు త్రివేణి, సంద్రు శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార విశ్వసనీయతను పెంచడానికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఎంతో ముఖ్యం

## - జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శివకృష్ణ ఠాగూర్
## - ఎంపీడీవో మేనక పౌడేల్




దేవరుప్పుల ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా పరిశ్రమల కేంద్రం జనగామ వ్యవస్థాపకత అభివృద్ధి కేంద్రం జనగామ వారి ఆధ్వర్యంలో ఉద్యమ రిజిస్ట్రేషన్ మీద ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శివకృష్ణ ఠాగూర్ ఎంపీడీవో మేనక పౌడేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు మహిళలు కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను నిర్వహించాలని సూచించడం జరిగింది. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ అనేది సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు చట్టపరమైన గుర్తింపునిచ్చే ఉచిత, కాగిత రహిత ఆన్‌లైన్ ప్రక్రియఅని ఇది ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, బ్యాంక్ రుణాలు పన్ను రాయితీలను పొందడానికి, అలాగే వ్యాపార విశ్వసనీయతను పెంచడానికి చాలా ముఖ్యమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా కే శ్రీనివాస్ ఏబీవీ గౌట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్ మూర్తి లీడ్ డిస్టిక్ మేనేజర్ జనగామ పాల్గొన్నారు. మూర్తి బ్యాంకు రుణాల మంజూరు ఎలా ఉంటుంది, అదేవిధంగా రుణ గ్రహీతల యొక్క ప్రమాణాలు ఏమిటి, సిబిల్ స్కోర్ సంబంధించినటువంటి వివరాలు తెలియజేయడం జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ యొక్క ప్రాముఖ్యత, రుణ మంజూరులో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఏ విధంగా సహాయపడుతుంది, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ యొక్క రిజిస్ట్రేషన్ ప్రాసెస్ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఈడీసీ మేనేజర్ చీటూరి సతీష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల గురించి వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ వడ్లూరి ఫిలిప్ పుష్పలత ఎంపీడీవో ఆఫీస్ సూపర్డెంట్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మండలంలోని యువకులు సిబ్బంది పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ




గూడూరు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరస్వామి కృషితో బుడిగే అనిత కు 17,000 రూపాయలు ఎడ్ల లలిత గారికి 60000 రూపాయలు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహాయంతో చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీమంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం





నర్సంపేట ఫిబ్రవరి 20, సూర్య మేజర్ న్యూస్ : జిల్లాల పర్యటనకు మాజీమంత్రి రాక మాజీ మంత్రి హరీష్ రావు హన్మకొండ,మహబూబాబాద్ జిల్లాలా పర్యటన సందర్భంగా హన్మకొండలో స్వాగతం పలికిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ,వర్ధనపేట మాజీ ఎంఎల్ ఏ ఆరూరి రమేష్ మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్





పరకాల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ స్కూల్లో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన భోజనం అందించాలని అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ నాయకులు మహేష్, సందీప్, వినయ్ విద్యార్థులు పాల్గొన్నారు